నేడు అమ్మవారి దర్శనం నిలిపివేత

దేవీపట్నం: గోదావరిలో వరద ప్రవాహం తగ్గకపోవడంతో ఆదివారం దేవీపట్నంలోని గండిపోశమ్మ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. అమ్మవారి ఆలయంతో పాటు స్థానికుల దుకాణాలు ముంపులోనే ఉన్నాయి. పాపికొండల విహారయాత్ర నిలిచిపోయింది.

అందాల పల్లకిపై.. రాధాగోపీనాథుల విహారం

రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం సాయంత్రం పల్లకీసేవలో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై రాధాగోపీనాథుల ఉత్సవమూర్తులను గౌతమఘాట్ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

వారు సరే.. వీరు కదలరే

రైల్వేస్టేషన్ మార్గం విస్తరణకు మీనమేషాలు

రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ రోడ్డులో వాహనాల రద్దీ

ఈనాడు, రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరంలో నిత్యం ట్రాఫిక్ చిక్కులతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రోడ్డు ఏదైనా ఉందంటే.. ముందు గుర్తుకువచ్చేది ప్రధాన రైల్వేస్టేషన్ మార్గం. ఆల్కాట్ గార్డెన్స్ నుంచి గూడ్స్ షెడ్ వరకు ఇరుకుగా ఉండడానికి తోడు ఆక్రమణలు, ఆటోలు అడ్డదిడ్డంగా నిలిపేయడం.. రైలు, బస్సు ప్రయాణికుల తాకిడితో కనిపిస్తుంటుంది. ఈ మార్గం విస్తరణకు సహకరించేందుకు రైల్వే సిద్ధంగా ఉన్నా.. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్(ఆర్ఎంసీ) అధికారులు అడుగు ముందుకేయకపోవడం పట్ల సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఎవరు వద్దన్నారో..

● రైల్వే ఆధీనంలో ఉన్న స్థలంలో 10 అడుగుల మేర ఎంత పొడవు అవసరమనుకుంటే అంత మేరకు (సుమారు 2 కి.మీ) ఇచ్చేందుకు రైల్వే సిద్ధంగా ఉందని.. భూమికి భూమి, రక్షణ గోడ నిర్మాణానికి సుమారు రూ.13 కోట్లు చెల్లించాలని రైల్వే అధికారులు ప్రతిపాదించారు.

● దీనిని కార్పొరేషన్ అధికారులు పక్కన పెట్టారనే విషయం తెలిసి ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి తదితరులు విస్మయానికి గురయ్యారు.

● వర్షం వస్తే గూడ్స్‌షెడ్ నుంచి రైల్వేస్టేషన్ దాటేంతవరకు మోకాలిలోతున రోడ్డుపై మురుగు నిలిచిపోతోంది. అయిదేళ్ల క్రితం గూడ్స్‌షెడ్ నుంచి ఆవలో కలిపేందుకు 150 మీటర్ల మేర పైపులైన్ల ఏర్పాటుకు నిర్ణయించారు.

● ఈ అంశం 'దిశ' సమావేశంలోనూ చర్చకు వచ్చింది. రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ఆర్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించి రైల్వే అధికారులతో మాట్లాడారు. పైపులైన్లు వేసుకుంటే అభ్యంతరమేమీ లేదని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ తెలిపారు. లిఖితపూర్వక ఆమోదం రావాల్సి ఉందన్నారు.

●రైల్వేస్టేషన్ మార్గంలో 35 వీధులున్నాయి. గతంలో 14 వీధుల మురుగు గూడ్స్‌షెడ్ ద్వారా ఆవకు, మిగతా వీధుల్లోది కాలువ ద్వారా ఐఎల్‌టీడీ వైపు వెళ్లేదని, ప్రస్తుతం కొత్తగా నిర్మిస్తున్న డ్రెయిన్‌లో అన్ని వీధుల మురుగు చేరేలా ప్రణాళిక చేశామని చెబుతున్నారు. గూడ్స్ షెడ్ వద్ద పైపులైన్లు ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారమయ్యే అవకాశముంది.

WANTED

1. PALM OIL PRODUCTION MANAGER: With 5 Years Experience able to manage Production Activities to work in Ghana, West Africa
2. PALM PLANTATION SUPERVISORS: Having Experience in Growing Palm Plantation to work in Ghana, West Africa.

Contact:9494959595
Email: rvripl@gmail.com
Address:
2-1-59, Opp:Subhadra Arcade Complex, 4th floor, Bhanugudi Junction, Kakinada-533004

పుష్కర పనులపై ఆరా

రాజమహేంద్రవరం: ఘాట్‌లకు వెళ్లే మార్గాలను పరిశీలిస్తున్న అధికారులు

వివరాలు 10లో...

'పది' ఫలితాల్లో అగ్రస్థానంలో నిలుపుదాం

శ్యామలాసెంటర్: పదో తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని డీఈవో కె.వాసుదేవరావు ఉపాధ్యాయులను కోరారు. స్థానిక దానవాయిపేట మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించారు. పదోతరగతి విద్యార్థులపై ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ హాజరును లీప్ యాప్‌లో ఉదయం 9గంటలలోపు నమోదు చేయాలని సూచించారు. ప్రశస్త ఆండ్రాయిడ్ అప్లికేషన్‌ను ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

VARICOSE VEINS
FREE CAMP
12th Sep, 2026 (9am - 5pm)
FREE
Dr. NITIN RIMMALAPUDI
Consultation & Venous Doppler Scan
WORTH Rs.5000/-
Delta HOSPITALS
deltahospitals.com
Venkateswara Nagar, Rajahmundry
For Registration Call:
85230 44338

అధునాతనమైన రోబోటిక్ హెర్నియా సర్జరీలు
ఖచ్చితత్వం | నైపుణ్యం
తక్కువ నొప్పి & మచ్చలు | త్వరిత రికవరీ
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి.
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic & Laparoscopic Surgeon
Call for an appointment
93 922 922 00

అశ్రునివాళి



రాజమహేంద్రవరంలో 40 సం॥రాల నుండి నిరంతరం అత్యుత్తమ వైద్యసేవలందిస్తున్న మంచి మనిషి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే వ్యక్తి
డా॥ శ్రీ బొమ్మన కృష్ణకుమార్ గారి మరణం మాకు తీరని లోటు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
డా॥ శ్రీ బొమ్మన కృష్ణకుమార్ గారు
M.S., FIAGES
Professor of Surgery, Examiner NTR University of Health Sciences, General Surgeon and Endoscopist, Specialist in General and Gastro Intestinal sugery
బొమ్మన హాస్పిటల్స్, రాజమహేంద్రవరం
జననం: 26-10-1958, మరణం: 24-08-2026
భార్య: బొమ్మన వెంకటలక్ష్మి
కుమారుడు - కోడలు - మనుమరాండ్రు:
బొమ్మన సుభాష్‌కుమార్ M.D., Radiology, FRCR (London) EDIR (Spain) - డా॥అర్చన M.D., (Pathology) (FRC.Path, London) - స్నిగ్ధ గాయత్రి, సౌమ్య పద్మిని
కుమార్తె - అల్లుడు - మనుమడు, మనుమరాలు
పేర్నేటి శ్రీఉమామహేశ్వరి - డా॥ కేశవ్‌కుమార్ M.D., (SPM) - కేశవ్ శ్రీకృష్ణ, భార్గవి
పెద్దకార్యం: ది.03-09-2026 గురువారం, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వెనుక, బొమ్మన హాస్పిటల్, రాజమండ్రి నందు జరుగును. 0883-2476652

శ్రద్ధాంజలి

మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలు పంచి, మా అందరి ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం శ్రీమతి మద్దుకూరి రంగనాయకి గారు ది.27-08-2026న స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రీమతి మద్దుకూరి రంగనాయకి గారు
W/o మద్దుకూరి సత్యనారాయణమూర్తి (లేటు)
జననం: 17-01-1949 మరణం: 27-08-2026
యండగండి
కుమారులు: - కోడళ్లు:
మద్దుకూరి శ్రీప్రభాకర్ - శ్రీభ్రమర
మద్దుకూరి శ్రీనివాస ప్రసాద్ (లేటు) - శ్రీప్రసన్న వల్లీసుబ్రహ్మణ్య ఈశ్వరి
మనుమరాండ్రు : అఖిలశ్రీ - సజ్జా బాలశివ, మద్దుకూరి శ్రీసంధ్య, మద్దుకూరి మోహన సువర్చల
పెద్దకార్యం: ది.06-09-2026 ఆదివారం, K.గంగవరం మండలం, యండగండి గ్రామంలో మా స్వగృహం నందు జరుగును.

WALK - IN - INTERVIEW
IMMEDIATE RECRUITMENT
PRODUCTION WORKERS 10th/Inter/ ITI Pass or Fail - 10
Asst. TECHNICIANS ITI / Diploma (2years Experience) - 06
PRINT FINISHING HELPERS 10th/Inter/ ITI Pass or Fail - 10
PRODUCTION SUPERVISORS Degree / ITI (2years Experience) - 06
SUPERVISORS (Operations) Degree / MBA (2years Experience) - 06
MARKETING EXECUTIVES Degree / MBA (2years Experience) - 05
FEMALE RECEPTIONIST / TELECALLERS Inter / Degree (1year Experience) - 04
GRAPHIC DESIGNERS (Seniors & Juniors) Photoshop Experience - 10
OPERATION MANAGERS Degree / MBA (4years Experience) - 05
PLANT/PRODUTION MANAGERS Degree / MBA (4years Experience) - 06
ఆసక్తి కలిగిన అర్హులైన యువతకు ఉద్యోగ అవకాశం
Interview on 30th August (Sunday)
9 am to 2 pm at Printonica
SRI SIVA RAMA DIGITAL PRESS
Printonica
Opp. Vijaya Theatre Lane, 2nd Left Street, Beside Kolla Veeraswamy Kalyanamandapam, T.Nagar, Rajahmundry. Ph: (0883) 2471141 / 42
HP INTERNATIONAL PRINT AWARD WINNER
Whatsapp - 7416542525
email: printonicajobs@gmail.com

GSL Medical College
NH-16, Lakshmipuram, Rajahmundry-533296, A.P.
Tel. No.0883-6699999 (Ext:1029), www.gslmc.com
Following Applications invited for Dr NTRUHS PDF courses (2025-26)

S. No.	Specialty	Seats	S. No.	Specialty	Seats
1	Musculoskeletal Radiology	01	5	Critical Care Medicine	01
2	Emergency Medicine	01	6	Spinal Surgery* (Second seat)	01
3	Diabetology	01	7	Neonatology	01
4	Gynecological Endoscopy & Laparoscopic Surgery	01	8	Arthroplasty	01

Eligibility: MD/MS/DNB/Diploma* in concerned speciality. Candidates should not exceed 45 years at admission and should be in sound health issued by Civil Surgeon.
✤ Diploma students need to have one-year Post Diploma service in a teaching institute with thesis/project submission.
Last Date of Submission of applications extended to 04 Sep 2026.
Contact No: 8520953628 Sd/- Principal

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 23-05-1963 మరణం: 24-08-2026
కీ॥శే॥ శ్రీమతి రావిపాటి సత్యనందం గారు
W/o రావిపాటి హనుమద్ రామ్ గోపాల్
మంచి మనసుకు ప్రతిరూపం... మమతానురాగాల మణిదీపం... మరువలేము నీ రూపం...
ఆత్మీయతను పంచిన అమృతమూర్తి శ్రీమతి రావిపాటి సత్యనందం గారు 24-08-2026 సోమవారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. భర్త: రావిపాటి హనుమద్ రామ్ గోపాల్
కుమారులు: - కోడళ్ళు:
రావిపాటి శ్రీ విజయ్ మారుతి రఘురామ్ - రావిపాటి శ్రీరోహిత
రావిపాటి శ్రీ వెంకటకృష్ణ వరుణ్ - రావిపాటి శ్రీహారిత
వియ్యంకుడు: - వియ్యపురాలు:
పాటంశెట్టి వెంకట శేషగిరిరావు - పాటంశెట్టి సూర్యకుమారి
మరిదిలు: డా॥ రావిపాటి సత్య రఘురామ్ (USA) -
రావిపాటి సూర్య కళ్యాణ్‌రామ్ - కీ॥శే॥ భాగ్యలక్ష్మి
రావిపాటి శ్రీనివాస రామచంద్రరావు - వెంకట లక్ష్మి
ఆడపడుచులు: డా॥ పోతుల వాణీరామ్ - డా॥ సూర్యనారాయణమూర్తి (USA)
గాదం గాయత్రీరామ్ - చంద్రశేఖర్
పంతం భవానీరామ్ - గాంధీమోహన్ (Ex. MLA)
మనుమలు, మనుమరాండ్రు: సాన్విరామ్, జశ్విత, రియాన్స్
స్టాఫ్ & వర్కర్స్:
జ్యోతిర్మయి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెద్దాపురం | రామ్‌గోపాల్ షిప్పింగ్ సర్వీసెస్ కాకినాడ | హానెస్ట్ ఆగ్రో ఎంటర్‌ప్రైజస్ కాకినాడ
పెద్దకార్యం: ది. 03-09-2026 గురువారం, కాకినాడ పళ్ళంరాజునగర్ రోడ్ నెం.3Bలో గల మా స్వగృహము నందు జరుగును, సెల్: 98481 60003, 99486 13999

ఆదర్శనేత విగ్రహావిష్కరణ

అంతులేని ప్రజాదరణతో 5 సార్లు శాసనసభ్యునిగా గెలిచి, సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకునిగా నిలిచి, తుదిశ్వాస వరకు ప్రజాజీవితంలో నిస్వార్థ సేవలందించి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వర్తించిన మీ జీవితం ఎందరికో ఆదర్శప్రాయం.
మీ జ్ఞాపకాలను స్మరించుకుంటూ.. నివాళులర్పిస్తున్నాము.
కొవ్వూరులో విగ్రహావిష్కర్త:
శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి
తదుపరి దొమ్మేరులో, విగ్రహావిష్కర్త:
శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు
తేది.30.08.2026 ఆదివారం ఉదయం గం.10.55 ని.లకు
విచ్చేయు అతిథులకు ఆత్మీయ ఆహ్వానం...
కృష్ణబాబు గారి అభిమానులు
కీ॥శే॥ శ్రీ పెండ్యాల వెంకట కృష్ణారావు గారు
మాజీ శాసనసభ్యులు, కొవ్వూరు (కృష్ణబాబు)

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2019 మోడల్ TATA Magic LED పిక్చర్ P3 క్వాలిటీతో ఉన్నది మంచి రన్నింగ్ కండిషన్‌తో అమ్మకం. Cont: ✆ 93927 25666.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ కం॥ Eternal Nutricare వారి మిల్లెట్ బిస్కట్లు, లడ్డూలు ఇతర ప్రొడక్ట్స్‌కు ఏరియా వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 90633 75585, 63020 17482.

BUSINESS OFFER

శ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిక్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/ పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీ టీమ్ సంపాదన. ✆ 7013203996.

FOR SALE

కాకినాడ, రమణయ్యపేట ఇండస్ట్రియల్ ఏరియాలో రన్నింగ్‌లో గల వాటర్ ప్లాంట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 93482 46222

BUILDING CONSTRUCTION

RJY మీ స్థలములో నచ్చిన విధంగా రెసిడెన్షియల్/ కమర్షియల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ చేయబడును. రెన్నోవేషన్/ డిస్మాండలింగ్ కొరకు ✆ 98855 66143.

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై మార్టిగేజ్ లోన్స్, Govt. ఎంప్లాయీస్, రిటైర్డ్ పెన్షనర్లుకు పర్సనల్ లోన్స్, స్థిరాస్తి ఏ బ్యాంక్‌లో ఉన్నా జిరాక్స్ పేపర్లుపై 2nd మార్టిగేజ్ లోన్. నోసిబిల్, అయోధ్య సొసైటీ, Cell: 9666547338

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

పి.వి.ఎస్.ఫైనాన్స్ కన్సల్టెన్సీ. మూపద్ద ప్రోపర్టీ & రిజిస్టేషన్ డక్యుమెంట్స్ మీద ప్రైవేట్‌ఫైనాన్స్, బ్యాంకు ఫైనాన్స్ మీద సెకండ్ మార్టిగేజ్‌లోన్స్ తక్కువ వడ్డీకే చేయును. ✆ 9493835167.

పర్సనల్ లోన్స్/బిజినెస్ లోన్స్ సిబిల్ ప్రాబ్లమ్స్ ఉన్నా ఎలిజిబిలిటీ లేకపోయినా సొల్యూషన్స్ మరియు లోన్స్ చేయబడును. ✆ 97043 41579, 94413 72978

INDUSTRY

[illegible] 8182673447.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

[illegible] RJY. ✆ 98669 13553.

REAL ESTATE

GENERAL

విశాఖపట్నం, మధురవాడ, [illegible] ✆ 8790021299.

FLAT FOR SALE

KAKINADA CITY

లగ్జరీ కొత్త ఫ్లాట్లు అమ్మకానికి కలవు [illegible] 1, 2, 2.5 & 3 BHK [illegible] ✆ 95534 94844, [illegible]

కాకినాడ, గోకులంలో 3BHK, E/F, 1650sft 203 & 204 Flats [illegible] 94255 91760, 99495 67892.

Flats for Sale
East & West Facing
[illegible]
2 & 3 BHK
[illegible]
G.N.CONSTRUCTIONS
✆ 94401 97786, 97055 36786

Kkd, బ్రిజరీ కాలనీ పార్క్‌వద్ద 3BHK, 2100 sft, 2 కార్ పార్కింగ్‌లతో గ్రౌండ్ ఫ్లోర్, ప్రతాప్‌నగర్‌లో 3 BHK 1600 sft ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మకం. 99899 41785

KAKINADA RURAL

రెడీటు ఆక్యుపై KKD, నడకుదురు IOC పెట్రోల్‌బంక్ దగ్గర వరలక్ష్మి రెసిడెన్సీలో 2BHK డీలక్స్‌ఫ్లాట్స్, అన్నిసౌకర్యాలతో (RERA అప్రూవ్). 7732009999, 9553682727

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి J.N.రోడ్ వాకర్స్‌రోడ్ 1st వీధిలో JMK రెసిడెన్సీలో అమ్మకానికి 3 BHK లగ్జరీఫ్లాట్, పూజగది, లిఫ్ట్, జనరేటర్, మున్సిపల్ వాటర్ కార్‌పార్కింగ్ 9395532032.

రాజమండ్రి శ్యామలానగర్, మల్లిన నగర్‌లో శ్రీలక్ష్మి అపార్ట్‌మెంట్-2లో Flat No.: F1, 1st ఫ్లోర్ S/F 1057 Sftతో అమ్మకం. ✆ 98496 78971.

GENERAL

3BHK 3BR Flat 4yrs old First floor fully furnished North facing 1400 Sft MRO Colony Morampudi, RJY for Sale. Contact Cell: 85001 12740.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ స్మార్ట్‌సిటీ పల్లంరాజు నగర్, రోడ్ No.3 నందు 372 చ॥గ॥ E/F నివాసయోగ్యమైన ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 99028 49479.

RAJAMAHENDRAVARAM CITY

RJYలో గణం-15 వేలకే కవలగొయ్యి తూర్పురోడ్ పేస్ 35x60 స్థలం మొత్తంగా, విడిగా ## ధవళేశ్వరం SBI వద్ద 110 గ॥ నార్త్‌ఈస్ట్ G+1 బిల్డింగ్ 40LC & 56 గ॥ ఈస్ట్ స్థలం 6LC. ✆ 83176 87457.

రాజమండ్రివాడ్రేవునగర్, బజాజ్ ఎలక్ట్రానిక్స్‌కి అతి దగ్గరలో ఆఫీసులకు అనువైనది 86-2-11లో గల 200 చ॥గ॥లో గల పాత ఇల్లు అమ్మకం. ✆ 9848064758

GENERAL

HOUSE FOR SALE
IN 500 SQ.YDS
@ PAMARRU
6km to
RAMACHANDRA PURAM,
Konaseema District
Ph: 9390099397, 9143299725

రామచంద్రాపురం, రాజగోపాల్ సెంటర్ దగ్గర, తోరంవారి వీధి, 65లక్షల అవకాశం ఉన్న ఆస్తి 255చ॥గ॥ & పాత ఇల్లు అమ్మబడును. ✆ 7032656509.

COMMERCIAL BUILDING FOR SALE
రాజమండ్రి
A.V.అప్పారావు రోడ్డు
నందు 435 చ॥గ॥
నార్త్ వెస్ట్ కార్నర్
బిల్డింగ్ అమ్మబడును
వివరాలకు
సంప్రదించండి
93979 09144
75981 11713
75984 92053

LAND FOR SALE

GENERAL

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

రాజమండ్రిలో [illegible] 761 [illegible] West Facing [illegible] ఫోన్: 94932 76269.

[illegible] ✆ 9390142000

PLOT FOR SALE

KAKINADA CITY

1) 300 Sq.yds N/E Road Facing corner Site for sale. 2) N/S Facing Ready to move Flats in Subham County, Turangi, Kakinada for sale. ✆ 95120 34430.

Kkd, శశికాంత్‌నగర్ E/F [illegible] Moula Realestate, Cell: 97055 36786, 9640129680

కాకినాడ, గంగరాజునగర్ నాగార్జున బ్యాంక్ కాలనీ వద్ద 150చ॥గ॥ DTCP, అప్రూవ్ సైటు అమ్మబడును. Cont: 70136 94489.

కాకినాడ జగన్నాథపురం శివాలయం పక్క వీధిలో E/F, (38x44) 186 గజాలు స్థలం అమ్మకం ఏడు అడుగులు దారి గజం 35000 ✆ 83418 60666.

కాకినాడ మధురానగర్ జన చైతన్య లేఔట్‌లో ప్లాట్ నెం.284 సౌత్‌ఈస్ట్ కార్నర్ 420 గజాలు స్థలం మరియు గైగోలుపాడు సాయిబావజ్ఞ కాలనీలో ప్లాట్ నెం.33 సౌత్‌ఈస్ట్ కార్నర్ 117గజాలు స్థలములు అమ్మకం. 98484 41932, 84648 17999.

KAKINADA RURAL

కాకినాడ చీడిగ గ్రామం బృందావనం కాలనీలో 185 చ॥గ॥ (30x55.6) స్థలం అమ్మకం. సౌత్ వెస్ట్ 2 రోడ్స్ కార్నర్ గ @ 29 వేలు. 6281295697.

కాకినాడ రూరల్ కిరణ్ కంటి హాస్పిటల్ 2KM Way to పెనుమర్తి సోమరాజు అప్రూవల్ లే అవుట్ నందు ప్లాట్: 133, 202 గజాలు సౌత్‌ఫేసింగ్ గల ప్లాట్ అమ్మకంనకు కలదు. సంప్ర: 99635 54331.

కాకినాడ, పిఠాపురం హైవే ఫేసింగ్ కమర్షియల్ DTCP అప్రూవ్ సైట్స్ 2 అమ్మబడును. సెంటు 12 లక్షలు మాత్రమే. Cont: 70136 94489.

కాకినాడ పనసపాడు వెళ్లే మెయిన్‌రోడ్‌లో (అంబేద్కర్ బొమ్మ పక్కన) W/F, 450 చ॥గ॥ స్థలం అమ్మకానికి/ డెవలప్‌మెంట్‌కు కలదు. ✆ 89193 44523, 81431 08609

కాకినాడ- యానాం NH-214 రోడ్‌కు చేర్చి చొల్లంగిపేట గ్రామం, నియర్ వివేకానంద పబ్లిక్ స్కూల్ 2,400 చ॥గ॥ల E/Fతో అమ్మబడును. ✆ 94402 18378.

PITAPURAM

MARKETING BY
SVR Infra
శ్రీ సహస్ర కౌంటీ
COMPLETED PROJECT
శ్రీ వశిష్ఠ కౌంటీ
RUNNING PROJECT
SH 173, Pithapuram
@ F.K. Palem
అద్భుతమైన 18 రకాల
[illegible]
Premium Luxury
KAUDA Layout
P.AYYAPPA NAIDU
Marketing Director
Contact: 9247109834

PRATHIPADU

అన్నవరం దగ్గర [illegible] 200 [illegible] వెస్ట్ [illegible] ✆ 99125 49541.

RAJAMAHENDRAVARAM CITY

HB.Colony E/F 260sqd site from Highway 200mts 1sqd 40K & Mallayyapeta W/F House 60 Lakhs negotiable ✆ 07068 50323

రాజమండ్రి మెయిన్‌రోడ్ [illegible] 250 [illegible] ✆ 98483 76343

[illegible] 1701.

[illegible] ✆ 85559 85227 & 95333 81385.

రాజమండ్రి నామవరంలో 576 [illegible] (234 [illegible]) [illegible] 98854 78989.

రాజమండ్రి లాలాచెరువులో 180 [illegible] ✆ 92488 36525

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి to [illegible] 40ft [illegible] 450 [illegible] ✆ 94111 44475.

[illegible] ✆ 89197 61415.

RJY, కొంతమూరు హైవే దగ్గరలో ప్రకృతి వేదిక ఎదురుగా 28x45=140 చ॥గ॥ N/F స్థలం అమ్మకం. Cont: 81216 07429.

Rjy సమీపంలో జి.ఎస్.ఎల్.కి. ఆదికవి నన్నయ యూనివర్శిటీకి దగ్గరలో గల చక్రద్వారబంధం ఊరుసందు ఇంట్లను ఆనుకుని Ruda అప్రూవ్ లేఅవుట్‌నందు E/F 150 sq yds స్థలము అమ్మకం. 95150 53171.

TUNI

Tuni- 75 Cents Commercial Land (with compound wall) opposite D-MART Facing Highway, Ph- 9611600611, 9848582586

తుని రైల్వేస్టేషన్ దగ్గరలో సీతారామపురం, రామాలయం ఎదురుగా 234 చ॥గ॥లలో నిర్మించిన పెంకిటిల్లుతో సహా అమ్మకమునకు కలదు. Cont: 99122 08060.

GENERAL

కాకినాడ to కత్తిపూడి
216 నేషనల్ హైవేని ఆనుకుని
కోకో ఫామ్స్ ఎదురుగా
పవన్ కల్యాణ్ గారి ఇంటి దగ్గరలో
అప్రూవ్డ్ లే-అవుట్ నందు
తక్షణ వ్యాపార అభివృద్ధికి
Highway Facing Plots
& రెసిడెన్షియల్ Plots
బ్యాంకు లోన్ | స్పాట్ రిజిస్ట్రేషన్ | ఫ్రీ సైట్ విజిట్
96031 94449

Plot for sale in Rayudupalem Kakinada. South facing 319 Sqyds. Contact 9642870440

Rajhamundry, AV Appa Rao Road, Bhaskaramma Nagar, 378 Yds, South/ East Plot @ 72,000/- Per Sqyd. ✆ 9908193007.

రాజమండ్రి ఆటోనగర్ జంక్షన్ కోట సత్యమ్మ గుడి దగ్గర NH-16 ఫేసింగ్ 350 గ (కమర్షియల్) + 400 గ॥ RUDA అప్రూవల్‌తో అమ్మకం. 9848474230.

GNT-VIJ హైవేలో, కాజా టోల్‌గేట్, నాగార్జున యూనివర్సిటీ, జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం, ORR, IRR, బటర్‌ఫ్లై జంక్షన్, ITపార్క్స్ దగ్గరలో 20 ఎకరాల CRDA అప్రూవ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ 70% బ్యాంక్‌లోన్ సౌకర్యంతో. 7799334555

ఏలేశ్వరం ఎంట్రన్స్‌లో పెట్రోల్ బంకు దాటిన వెంటనే కుడి ప్రక్కన మెయిన్‌రోడ్డుకి PJ విహార్ అపార్ట్‌మెంట్‌కి మధ్యలో 1000 గ॥లు W/F కమర్షియల్‌గా ఉపయోగపడు స్థలం అమ్మబడును. సంప్ర: ✆ 89772 11961.

నేషనల్ హైవేకి అతిదగ్గరలో వేమగిరి గ్రామములో 154, 153, 106 గజాల తూర్పు ఫేసింగ్ స్థలాలు అమ్మబడును లేదా ఏకమొత్తముగా ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించండి. 9885552888

@పెద్దాపురం సుధాకాలనీ ఆర్కా స్కూల్‌కి చేరువలో L.P. లేఔట్ లో తూర్పు, నార్త్ ఫేసింగ్ ప్లాట్లు అమ్మకం. 90% బ్యాంకు లోన్* సౌకర్యం. ఫోన్: 94411 63031

నల్లజర్ల, డాల్ఫిన్ వాటర్ ప్లాంట్ రోడ్ నందు 11 సెంట్లు ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్ 98484 24284.

గాడాల స్కూల్ ప్రక్కన 177 గ॥ W/F 13.5 లక్షలు మాత్రమే, ADBరోడ్ కమర్షియల్ 690గ॥ DTCP ఈస్ట్ గ॥ 3500/- మాత్రమే, నో మీడియేటర్స్. ✆ 8977617777.

రాజమండ్రి బొమ్మూరు, AMG Eye హాస్పిటల్ దగ్గర నార్త్ ఫేసింగ్ 40 అడుగుల రోడ్‌లో 230 చ॥గ॥ స్థలం అమ్మకము. సెల్: 9603259247, 9492175538.

కాకినాడ, నాగమల్లితోట, Opp: ఆశ్రమం స్కూల్‌రోడ్ బోట్‌క్లబ్ దగ్గరలో 600గ॥ స్థలం, చుట్టూ కాంపౌండ్‌వాల్‌తో ఉన్నది అమ్మకం, 9989520123, 8144023456

RJY ఎయిర్ పోర్ట్ రోడ్ గాడాల ఊరులో DTCP లేఅవుట్‌లో 122 చ॥గ॥ W/F స్థలం అమ్మకమునకు కలదు. ✆ 83411 92427.

అన్నవరం రైల్వేస్టేషన్ రోడ్‌లో రోడ్‌కు 300 అ॥ లోపల 5 సెంట్లు చొప్పున 9 సైట్లు, మరియు (78x240) 40 సెం॥ స్థలం అమ్మబడును. నోబ్రోకర్స్, 73375 22969.

దివాన్‌చెరువు DBV రాజుగారి DTCP లేఅవుట్ హైవేకి దగ్గరగా విల్లాలు ఎదుట పడమర/ ఉత్తర కార్నర్ 60 అడుగుల రోడ్డును చేర్చి 600గ॥ కమర్షియల్ సైటు అమ్మకం. ✆ 9848202742.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడలో 1500 చ॥గజాల్లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా నెలకు 4x30,000 (1,20,000/-) అద్దెలువచ్చే కమర్షియల్ గొడౌన్ అమ్మబడును. ✆ 9949343008

LEASE/ RENT

GENERAL

Rajahmundry Mallayyapeta 4 Shops Road Facing Back Side Residential House and Open Site. Ph: 9676321644.

PROPERTY FOR SALE

GENERAL

పిఠాపురం రోడ్, పండూరు గ్రామం దగ్గర, గోర్స గ్రామం కొత్త రామాలయం ఎదురుగా ఉన్న 1.58 సెంట్లు (76.5 గజాలు, 1400 చ.అ.) స్వతంత్ర భవనం (గ్రౌండ్ ఫ్లోర్‌లో 4 షాపులు, ఫస్ట్ ఫ్లోర్‌లో 2 బెడ్‌రూమ్ ఇల్లు) ₹ 22 లక్షలకు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 9666526914

LAND REQUIRED

GENERAL

Land/Building Required. 2Acrs of Land/Land with Building on Lease/Purchase basis suitable for Institutional use - Owners may Call: 94916 06933. Location preference Rjy.

TO LET

Independent Portion E/F 3BHK Portion 2200 sft. Fully Cupboards, Semi Furnished, Car Parking for Office/Guest House/ Families/Hostel. Rent 25k & E/F 2BHK, 1st Floor, 1000 sft. Bachelors/Family Rent 10k at H.No.70-2-162/2,Near Boat Club KKD. 62817 22458.

Kakinada Gaigolupadu Junction Main Road E/F 1200Sft, Fully Furnished, Interiors, A/C's C.C Cameras T.V 24Hrs.Water. ✆ 9676321644

రెసిడెన్స్ / కమర్షియల్
కాకినాడ ఆశ్రమ్ పబ్లిక్ స్కూల్ దగ్గర నారాయణ కాంప్లెక్స్‌లో 2nd ఫ్లోర్, 2BHK ఫ్లాట్ రెసిడెన్స్/ కమర్షియల్స్‌కు అద్దెకు కలదు.
Rent Rs.9,000/-, No Lift
✆ 94909 00103

రాజమండ్రి గాంధీపురం పార్క్ దగ్గర శ్రీ రాఘవేంద్ర అపార్టుమెంట్ నందు 2nd ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.7, వెజిటేరియన్సుకు మాత్రమే అద్దెకు కలదు. Cell: 8096410254

కాకినాడ, సర్పవరం FCI కాలనీ, శుభానికేతన్ స్కూల్ ఎదురుగా 2&3 BHK గ్రౌండ్ ఫ్లోర్ E/F ఇండిపెండెంట్ హౌస్ కారు పార్కింగ్‌తో అద్దెకు. ✆ 98481 67417, 63039 27967.

రాజమండ్రి-జాంపేట: ఎలక్ట్రికల్ ఆఫీసు వెనుక వీధిలో సుమారు 11'6"x11'2" గల రెండుషాపులు కలిపిగాని, విడిగా గాని అద్దెకు సంప్ర. ✆ 63011 36401.

TO-LET
కాకినాడ, గంగరాజు నగర్ రోడ్ నెం: 6, 4th రైట్‌లో గల డూప్లెక్స్ బిల్డింగ్. 2 బెడ్ రూమ్స్, 2 హాల్స్, కిచెన్, డైనింగ్, పూజగది, ఫర్నిచర్‌తో అద్దెకు ఇవ్వబడును.
70324 57777

COMMERCIAL

రాజమండ్రి మెయిన్‌రోడ్ టౌన్‌హాల్ రోడ్డులో Opp: శోభా హోటల్ షోరూం. 1st ఫ్లోర్ ఆఫీస్ రూమ్‌తో ఆఫీసులకు, బ్యాంకులకు & షాపు కూడా అద్దెకు. ✆ 9848376343.

దేవరపల్లి హైవే నెం 45, ఏలూరు రోడ్ దగ్గరలో 4500 చ॥అ॥ ఇండస్ట్రియల్ షెడ్ 80 H.P విద్యుత్, బోర్వెల్, వర్కర్స్ రూమ్స్ ఇతర సదుపాయాలతో అద్దెకు. 94914 97809.

RJY, గోకవరం బస్టాండ్ దగ్గర 4500 sft.తో E/F G+3 కమర్షియల్ బిల్డింగ్, గాంధీబొమ్మ దగ్గర 2&3 ఫ్లోర్స్ హాస్టల్స్, హాస్పిటల్స్, ఆఫీసులకు అద్దెకు. 9704212244

కాకినాడ 100బిల్డింగ్స్ సెంటర్ నారాయణ జూనియర్ కాలేజ్ ఎదురుగా కమర్షియల్ షెడ్ (30x30) కొలతలతో అద్దెకు కలదు. ✆ 77024 44787.

గొడౌన్ అద్దెకు. RJY, మోరంపూడి జాస్తి బుల్లెమ్మాయి కాలేజీ దగ్గర 3300 Sft, N/E కార్నర్ 2వైపులా రోడ్లు గల గొడౌన్ ఆఫీస్‌రూమ్‌తో అద్దెకు. 9393204918.

5 అంతస్తుల
కమర్షియల్ కాంప్లెక్స్ అద్దెకు
రాజమండ్రి కలెక్టరేట్ దగ్గర బొమ్మూరు జంక్షన్ వద్ద 90 Ft. రోడ్‌ను ఆనుకుని, 2 లిఫ్టులతో ఒక్కొక్క ఫ్లోర్ 4500 sft చొప్పున 5 ఫ్లోర్లు పార్కింగ్‌తో అద్దెకు కలదు.
98486 04551

JOBS

Wanted Spoken English Teacher for 1-10 classes. Talent E.M. School, Narendrapuram, Rajanagaram, Contact Cell: 91601 23546.

Wanted Generator Marketing Sales Executives, Service Engineers and Freshers can also apply. Work Place: Kakinada Town. Local Candidates Preferable. Srivatsasa Energy Pvt Limited. Contact: 73309 18143 Mail ID: srivatsasaes@gmail.com

Tally Experienced Accountant Knowledge in GST& Internet Work in Accounts Office, RJY, Nr. Fort Gate, F/P Time. Con: 9908795068.

Wanted: Marketing Executive for a Reputed Textile Company Required: Degree Preferred. Skills: Fluent in Telugu,English& Hindi Must be willing to travel. Apply by:02-09-2026 Email: info@primetextiles.in WhatsApp:9392902241

Managers/Asst. Managers in Insurance Company is Above 40 yrs Salary 30K+ Others. Contact Cell: 90108 09384.

Wanted Computer Typist to work at Advocate Office at Ramaraopeta, Kakinada, Attractive Salary. ✆ 90599 69688, 8897872455

Wanted Godown Incharge and Commercial Bolero Driver, Good Salary. Contact Cell: 80080 34365, 96760 74365.

Wanted Super Speciality Hospital Rajahmundry MBA HR Female also preferable. Contact on: 80084 45544.

Wanted Kindergarten Teacher ★ Computer Operator cum Faculty ★ PET send CV's to: apspemhschool@gmail.com, Ph: 83740 04556, 3rd Bn., APSP E.M. High School, Commandant, 3rd Bn., APSP, Kakinada.

Sreedhars CCE, Rjy. Office Executive, Counsellors(F), Verbal Ability, Banking Awareness & Gen Studies (Bio. & Hist.) Faculty Contact Cell: 73372 75352, 9390575640.

Wanted 4-Autocad Designers/ Drafting Q: Civil Engg., Diploma/ B.Tech., Females only Cont. Cell: 93921 38942.

DEW FOAMS PRIVATE LIMITEDలో చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. అర్హత: MBA 1-2 సం॥లు అనుభవం గలవారికి ప్రాధాన్యత. రెజ్యూమ్ పంపవలసిన ఈమెయిల్: hodewfoamsegmail.com. ✆ 81795 19955.

అర్జెంటుగా కావలెను:- తూర్పు & పశ్చిమ గోదావరి జిల్లాలో ఔట్‌సోర్సింగ్ / కాంట్రాక్ట్ పద్ధతిలో కొన్ని డిపార్ట్‌మెంట్‌లో పనిచేయుటకు కమర్షియల్ & బుకింగ్ క్లర్క్స్ కంప్యూటర్ & డేటా ఎంట్రీ (DEO's) రికార్డ్ & జూనియర్ అసిస్టెంట్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్స్ & సర్వేయర్స్, అటెండర్స్, సూపర్‌వైజర్స్, Q:10th, ఇంటర్, ITI, ఎనీడిప్లమో, ఎనీబిటెక్, ఎనీ డిగ్రీ, PG, MCA, MBA, (M/F) Age:18to42 జీ: 20 to 60K ✆ 7036613444.

WANTED
AMARON బ్యాటరీస్ డిస్ట్రిబ్యూటర్స్ కంపెనీ నందు పనిచేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను.
కావలసిన ప్రదేశములు:
1. అమలాపురం 2. కాకినాడ 3. రాజమండ్రి
▲ ఆఫీస్ ఇన్‌ఛార్జ్
▲ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
▲ అకౌంటెంట్ ▲ స్టాక్ ఇన్‌ఛార్జ్
▲ కంప్యూటర్ ఆపరేటర్ (టాలీ)
▲ టెలీకాలర్స్
▲ ఎలక్ట్రీషియన్ DC బ్యాటరీ చెకింగ్
▲ హెల్పర్స్ ▲ వేన్‌డ్రైవర్
▲ వేన్ క్లీనర్
ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాను వాట్సాప్ ద్వారా మాత్రమే సంప్రదించగలరు.
SREE GOPAL AGENCIES
కమర్షియల్ రోడ్, కాకినాడ
WHATSAPP NO:
93937 89999

హైదరాబాద్‌లో పనికి ఆడ వంట మనిషి కావలెను. వయస్సు 45సం॥లోపు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 25,000/- - 30,000/- ✆ 7675053251.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం HYD కొరకు సూపర్‌వైజర్లు, అడ్మిన్లు(Male) కావలెను Age: 30 to 50 భోజనం, వసతి, మంచిజీతం కలదు. నాగోల్. 9441381122

RJY, ILTD Junction ఆదిత్య ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో లేడీ స్టాఫ్ కావలెను. Qua: 10th, Age: 20-40, (9am-7pm), జీ: 10K+. ✆9985715930

కాకినాడలో జ్యూయలర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 88855 92495.

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 5 గంటలకు ప్రభాతసేవ, మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీఐశ్వర్య హోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన, 6 గంటలకు గోపూజ, అష్టోత్తర నామార్చన పూజలు, దర్శనాలు ప్రారంభం. 11.30కు నిత్య కల్యాణం, 12 గంటలకు అర్చన. ● మధ్యాహ్నం ఒంటిగంట నుంచి విరామం. ● సాయంత్రం 4 నుంచి మళ్లీ దర్శనాలు ప్రారంభం, 6 గంటలకు అర్చన. ● రాత్రి 7.30 గంటలకు నైవేద్యం, 8 గంటలకు పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పండుగప్ప.. పది కిలోలబ్బా..!

కొత్తపల్లి, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ చేపలరేవులో వేటకు వెళ్లిన మత్స్యకారుడి వలకు పది కిలోల బరువున్న పండుగప్ప చేప చిక్కింది. బహిరంగ వేలం నిర్వహించగా ఓ మహిళ రూ.6 వేలకు కొనుగోలు చేశారు. వీటికి మార్కెట్లో మంచి డిమాండ్‌తోపాటు అత్యంత రుచికరమైన చేప కావడంతో దక్కించుకునేందుకు పోటీపడతారని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శ్రీరామకృష్ణ తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	16,000
పాతకాయ: గండేరా	23,500
గటగట	21,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	20,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-21,000
కొత్త (పచ్చి) కాయ	20,000-21,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	257-00

ఈ శ్రావణమాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో.. సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!

ఆర్యవైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఆర్యవైశ్య కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 ఆగస్టు 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414** & **9247528829** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

NOTE: ఈ శ్రావణంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో
✦ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం)
✦ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

మధురమే... మధురమే... మధురమే...
ఈ క్షణములు ఇంకా మధురమే...
పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
80085 97607



పటవల హైడా కాలేజీ నందు ఆఫీస్ అసిస్టెంట్స్ (M), క్యాషియర్స్ (M/F), స్టోర్ కీపర్స్ (M), వెహికల్ ఇంచార్జ్ (M) పనిచేయుటకు కావలెను, ఆకర్షణీయమైన జీతం కలదు Contact Cell: 89859 48950, 98481 92527.

బిజినెస్ కన్సల్టెంట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అర్జెంట్‌గా కావలెను. రెజ్యూమ్ వాట్సాప్ చేయండి. Contact Cell: 79812 60189.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు ★PRO ★ అకౌంటెంట్ ★ సివిల్ ఇంజనీర్ ★ రిసెప్షనిస్ట్ కావలెను. ✆ 80991 91919

బాబు ప్యాకర్స్ అండ్ మూవర్స్, సర్పవరం, కాకినాడలో ఆఫీస్ స్టాఫ్ & ప్యాకింగ్ బాయ్స్ కావలెను. డ్రైవింగ్ తెలిసినవారికి ప్రాధాన్యత. Cont: ✆ 77948 02299.

కాకినాడ LVM రెడ్ క్రాస్ బ బ్యాంకు నందు టెక్నీషియన్‌గా పనిచేయుటకు అనుభవం గల ఇంటర్ సైన్స్ పాసైన వారు కావలెను. ✆ 91826 60025, 0884-2371409.

సీసీటీవీ & నెట్‌వర్కింగ్ వర్క్‌కి ఎక్స్‌పీరియన్స్‌డ్ మరియు ఫ్రెషర్స్ కావలెను (లొకేషన్: హైదరాబాద్, చెన్నై). ✆ 9731722666 / 9731567105

తెలుగు మ్యారేజ్‌బ్యూరో రాజమండ్రి బ్రాంచ్ నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళా అభ్యర్థులు కావలెను. సంప్ర సెల్: 98851 41567, 80740 26851

రాఘవ ఆటోఫైనాన్స్ Kkd, రావులపాలెం, Rjy, Amp, తుని, జగ్గంపేటల్లో చేయుటకు బిజినెస్ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9063180344, 7680880302.

చెన్నైలో ఇంటి పని, వంట పని చేయుటకు 50 సం॥లు లోపు ఆడ మనిషి కావలెను. బాధ్యతగా ఉండేవారు సంప్రదించండి. Contact: 92912 35428.

టెలికాలర్స్ (F), ఫీల్డ్‌వర్క్ (M/F) ఆర్డర్స్ బుక్‌చేయుటకు కావలెను. 20,000 - 40,000, కమీషన్, Q: 10th to డిగ్రీ, Age: 23-35. ✆ 9063385043.

శ్రీలక్ష్మి వెంకటేశ్వరా వెహికల్ ఫైనాన్షియర్స్, తాడితోటనందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ (35 సం॥), కలెక్షన్ బాయ్స్ (25 సం॥) కావలెను. సం: 96662 19999.

రాజమండ్రి మెయిన్‌రోడ్‌లో గల JRB జ్యూయలర్స్ షోరూమ్ నందు పనిచేయుటకు స్త్రీ అభ్యర్థినులు-2 కావలెను. Qul: ఇంటర్/డిగ్రీ అనుభవం అవసరం లేదు, Age: 25 సం॥లోపు, రాజమండ్రి లోకల్ వారు మాత్రమే పనిచేయువేళలు: 10.30 to 8.30. ✆ 9848183683.

రాజమండ్రి రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో ఇంటిపని, వంట పని చేయడానికి ఆడ పనిమనిషి కావలెను. Contact Cell: 95057 63474.

నిడదవోలులో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు 2 వీలర్ కలిగి ఇంటర్/డిగ్రీ. డిటిపి పేజ్‌మేకర్, తెలుగు టైపింగ్ చేయగలవారు సంప్రదించండి: 94914 24477.

సూపర్‌వైజర్ ప్రముఖ హోర్డింగ్స్ కంపెనీలో వర్క్ సూపర్‌వైజర్‌గా నిడదవోలులో పనిచేయుటకు 30 సం॥లోపు వారు కావలెను. సంప్రదించండి: 94914 94488.

ఫ్లెక్స్ ప్రింటింగ్ ఫొటోషాప్‌లో అనుభవం కలిగి నిడదవోలులో ఫ్లెక్స్‌మిషన్ వద్ద పనిచేయుటకు 30 సం॥లోపు వారు కావలెను. జీతం: 20 వేలు. 94914 64466.

కాకినాడ, అమలాపురం, పెద్దాపురం, మండపేట ఏరియాలలో ప్రముఖ యూజ్డ్ టూవీలర్ కన్సల్టెన్సీ & ఫైనాన్స్ కం॥ నందు పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్ ఫీల్డ్ వర్క్ చేయుటకు సొంత టూవీలర్ గల యువకులు కావలెను. నో టార్గెట్ నెలకు 18 నుండి 25వేలు సంపాదన. ✆ 99663 65616.

అనుభవం కలిగిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ Male/Female 4 Nos. కావలెను. రాజమండ్రిలో నూతనంగా ప్రారంభించిన NBFC నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ హెడ్ ఆఫీస్, రాజమండ్రి నందు పనిచేయుటకు అర్జెంట్‌గా కావలెను. అయోధ్య బిజినెస్ ఫైనాన్స్ Pvt Ltd., ✆ 91002 33999, 98662 48160.

రాజమండ్రి పాతసోమాలమ్మ గుడి వీధిలో గల సామ్రాజ్యసిల్వర్ కింగ్‌డమ్ షోరూం నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ (M/F) కావలెను. ✆ 93999 80215

రాజమండ్రి దానవాయిపేటలోని కిఫి హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (Female) కావలెను. Contact Cell: 83330 23456.

రాజమండ్రి, దానవాయిపేటలో నూతనంగా ప్రారంభిస్తున్న ప్రముఖ క్రాఫ్ట్ బ్రూవరీ & కిచెన్‌నందు పనిచేయుటకు ★ గెస్ట్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ ★ కెప్టెన్/ ఆర్డర్ టేకర్స్ ★ బార్ టెండర్స్ & సర్వర్స్ Male/ Female కావలెను. Cont: Cell: 96978 66666.

రాజమండ్రిలో ఆడిటర్ ఆఫీస్ నందు పనిచేయడానికి డిగ్రీ చదివిన యువకులు కావలెను. అనుభవం 0 నుంచి 2 Yrs. ✆ 9248851299, 9705585941.

మా రియల్‌ఎస్టేట్ కంపెనీకి ఆఫీస్ గుమస్తాలు, సైట్ ఇన్‌ఛార్జిలు, కంప్యూటర్ ఆపరేటర్, డ్రైవర్ కావలెను. రాజమండ్రి, Cont. Cell: 98481 88059.

రాజమండ్రి ధవళేశ్వరం: మేనేజర్ కావలెను. మాన్యుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ ఆపరేషన్స్, D2C లాజిస్టిక్స్ విభాగం. కంప్యూటర్ నాలెడ్జ్, ఇంగ్లీష్ ఫ్లూయెన్సీ, హిందీ తెలుసున్న 35 సం॥లోపు ఉన్న ఎక్స్పీరియన్స్ కావలెను. ✆ 9700273767.

డ్రైవర్స్ (స్కూల్‌బస్/కారు), వార్డెన్స్ (మగ/ఆడ) వాచ్‌మెన్ ఫ్యామిలీ, సెక్యూరిటీ గార్డ్స్ & వంటమనిషి (ఆడ) పని చేయుటకు కావలెను. సంప్ర: ఎ.వి.ఎ. రోడ్, రాజమండ్రి. ✆ 9494158858.

RJYలో హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సెస్ కావలెను. Qly: GNM or BSC Nursing. 2. వాచ్‌మెన్/ సెక్యూరిటీ గార్డ్ కావలెను. ✆ 7674999906/09.

ఆఖరి అవకాశం
రాజమండ్రి సిటీ మరియు చుట్టు పక్కల ప్రాంతాల్లో SBI LIFE దానవాయిపేటలో ఉద్యోగ అవకాశాలు/నియామకాలు. గృహిణులు, రిటైర్డ్ ఎంప్లాయీస్, ప్రైవేట్ ఎంప్లాయీస్ . రియల్ ఎస్టేట్, చిట్స్ వారికి ప్రాధాన్యత.
జీతం: 25,000+PF+HI+LI.
73964 43330

సోలార్ &EV చార్జింగ్ స్టేషన్ ప్రొడక్ట్ కొరకు వాక్‌చాతుర్యంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ Qul: BA/B.Com & ITI ఎలక్ట్రికల్‌వారు కావలెను. Cell: 9052012348.

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: ✆ 86880 56789.

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hydలో. Ph: 8096770770/ 9985601234.

టైలరింగ్ హెల్పర్స్, షాపులో పని చేయుటకు హెల్పర్స్ మరియు డిజైనర్స్ కావలెను. Cont: శ్రీ గౌరీ బొటిక్, J.N. రోడ్, R.K. రెసిడెన్సీ ప్రక్కన, రాజమండ్రి. ✆ 9573066977

కాకినాడ, రామకృష్ణారావుపేటలో గల చందమామ చిల్డ్రన్స్ హాస్పిటల్ నందు పనిచేయుటకు వాచ్‌మెన్ వైఫ్ & హస్బెండ్ కావలెను. ✆ 99481 42315.

రాజమండ్రిలో ఇంటి, వంటపని చేయడానికి కనీసం 5 సం॥ వంట అనుభవం/ నైపుణ్యత కలిగిన వంట మనిషి కావలెను. Cont: ✆ 95150 53174.

రాజమండ్రిలో ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు అనుభవం కలిగిన కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, సీనియర్ అకౌంటెంట్ కావలెను. ✆ 95150 53174.

సెంట్రల్ మెడికల్ స్టోర్స్, రాజమండ్రి నందు పనిచేయుటకు ఫార్మాసిస్ట్‌లు, అకౌంటెంట్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male & Female), డెలివరీ స్టాఫ్ కావలెను. Fresh/ Exp Cont: ✆ 79890 78556.

2024 సంవత్సరం లోపు LLB పాసైన అభ్యర్థి కావలెను. పట్టా ఇళ్లకు, స్కూల్స్, నర్సింగ్ హోమ్‌లకు, ఇళ్లకు లోన్స్ ఇప్పించబడును. Cont: ✆ 92488 36525

కాకినాడ రెస్టారెంట్‌లో బిర్యానీ, సౌత్ ఇండియన్, చైనీస్ & టిఫిన్ మాస్టర్స్ & టీ & జ్యూస్ షాప్ (బాయ్స్ & గరల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

Hydలోని ప్రముఖ టిఫిన్ సెంటర్‌లో స్టాల్ బాయ్స్ సూపర్‌వైజర్స్ (ఫ్రెష్/ Exp) కావలెను. జీ: 18K, 12 గం॥ ఫ్రీ వసతి+ భోజనం. 9666934949/ 9963165905.

కాకినాడ ప్రముఖ రాజకీయ నాయకుడి దగ్గర PAగా పనిచేయుటకు తెలుగు రైటింగ్ స్కిల్స్ & సోషల్ మీడియా సర్వీసెస్ చేయువారు కావలెను. ✆ 98850 33533

FACULTY/ TEACHERS

Wanted Biology & English Teachers for High School. Qly: B.Ed. Submit Resume+ Demo at Cherukuri Vidyalayam, Main Road, Near Subramanyeswara Swamy Temple. Cont. Cell: 80086 68888, 88384 01353. E-Mail: hr@cherukurigroup.org

ప్రముఖ విద్యాసంస్థ కాకినాడ శాంతినగర్‌లో హై స్కూల్‌లో హిందీ మరియు సోషల్ సబ్జెక్ట్స్ బోధించటకు టీచర్లు కావలెను. Cont: ✆ 95026 35557.

DRIVERS

కాకినాడలో పనిచేయుటకు అనుభవం గల కార్ డ్రైవర్ కావలెను. మంచి జీతం కలదు. Contact Cell: 73961 68423

ACCOUNTING

అకౌంటెంట్ GST IT రిటర్న్స్ వేయగలిగిన అకౌంటింగ్‌లో అనుభవం గలవారు నిడదవోలులో పనిచేయుటకు కావలెను. 94914 24477.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సర్వీసెస్ కొవ్వూరు, సగ్గొండ, తాడువాయి లలో సెక్యూరిటీ Guards 50 మంది, 8 గంటల డ్యూటీ, జీతం చేతికి ₹13000/, W/H, ₹3000/ PF & ESI, ఉచిత నివాసం, సబ్సిడీ భోజనం. ✆ 63030 40953.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-55 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

aha@eenadu.in

ఆహా! .. ఏమి రుచి

పనీర్ రుచిగా ఉండటమే కాదు.. మంచి పోషకాహారం కూడా. దీంతో దమ్ పనీర్, చిల్లీ పనీర్ వంటి కూరలు, టిక్కా, పకోడీ, సమోసా లాంటి చిరుతిళ్లు, ఖీర్, సందేశ్ లాంటి స్వీట్లు.. ఇలా బోలెడన్ని రకాల వంటకాలు చేసుకోవచ్చు. మీ కోసం పనీర్‌తో కొన్ని ప్రత్యేక రెసిపీలు..

పనీర్‌తో పసందైన రుచులు

బ్రెడ్ రోల్స్

కావలసినవి: పనీర్- 200 గ్రా, బ్రెడ్ స్లైసులు- 12, ఉల్లి తరుగు, కొత్తిమీర- గుప్పెడు, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముద్ద, నిమ్మరసం- స్పూన్ చొప్పున, కారం, గరం మసాలా, మిరియాల పొడి, చాట్ మసాలా- అర స్పూన్ చొప్పున, ఉప్పు- తగినంత, మొక్కజొన్న పిండి- 2 టేబుల్ స్పూన్లు, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: వెడల్పాటి గిన్నెలో తురిమిన పనీర్, ఉల్లి, పచ్చిమిర్చి, అల్లం, కారం, గరం మసాలా, చాట్ మసాలా, మిరియాల పొడి, ఉప్పు, నిమ్మరసం, కొత్తిమీర వేసి కలపాలి. ఈ మిశ్రమంతో పొడవుగా రోల్స్ చేసుకోవాలి. మొక్కజొన్న పిండిలో రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కలిపి ఉంచాలి. బ్రెడ్ స్లైసుల అంచులను తొలగించాలి. ఒక్కో స్లైసును నీళ్లలో ముంచి, వెంటనే తీసేయాలి. దాని మధ్యలో పనీర్ ఫిల్లింగ్‌ను ఉంచి, చాపలా చుట్టి, అంచులను మూసేయాలి. వీటిని మొక్కజొన్న పిండిలో ముంచి తీసి, కాగుతున్న నూనెలో వేయిస్తే.. 'పనీర్ బ్రెడ్ రోల్స్' రెడీ.

పనీర్ చీజ్ బాల్స్

కావలసినవి: పనీర్- 200 గ్రా, చీజ్- 100 గ్రా, ఉప్పు- రుచికి తగినంత, బంగాళదుంపలు- రెండు, మొక్కజొన్న పిండి- మూడు టేబుల్ స్పూన్లు, బ్రెడ్ పొడర్- అర కప్పు, పచ్చిమిర్చి- రెండు, కొత్తిమీర తరుగు- గుప్పెడు, అల్లం తురుము- స్పూన్, చాట్ మసాలా, కారం, మిరియాల పొడి, గరం మసాలా- అర స్పూన్ చొప్పున, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: ముందుగా పనీర్, చీజ్‌లను తురిమి సిద్ధంగా ఉంచాలి. బంగాళదుంపలను ఉడికించి, మెత్తగా మెదపాలి. అందులో పనీర్, పచ్చిమిర్చి, కొత్తిమీర, అల్లం తురుము, చాట్ మసాలా, కారం, ఉప్పు, మిరియాల పొడి, ఒక స్పూన్ మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో చిన్న రొట్టెలా చేయాలి. వాటి మధ్యలో తగినంత చీజ్ ఉంచి, అంచులు మూసేసి, బంతిలా చేయాలి. మిగిలిన మొక్కజొన్న పిండిలో కొద్దిగా నీళ్లు పోసి కలపాలి. పనీర్ బాల్స్‌ను మొదట కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌లో ముంచి, తర్వాత బ్రెడ్ పొడిలో దొర్లించి, ఫ్రిజ్‌లో ఉంచాలి. పావుగంట తర్వాత కాగుతున్న నూనెలో వేయిస్తే సరిపోతుంది.

పనీర్ చమ్ చమ్

కావలసినవి: పనీర్- 250 గ్రా, కొబ్బరి తురుము- అర కప్పు, మైదా, రవ్వ- స్పూన్ చొప్పున, పంచదార- 2 కప్పులు, నీళ్లు- 5 కప్పులు, యాలకుల పొడి- అర స్పూన్, కుంకుమపువ్వు- కొద్దిగా, పాలు- 2 టేబుల్ స్పూన్లు, పిస్తా, బాదంపప్పు పలుకులు- 2 టేబుల్ స్పూన్ల చొప్పున

తయారీ: గోరువెచ్చని పాలలో కుంకుమపువ్వు వేసి నానబెట్టాలి. పనీర్‌ను తుంచి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో మైదా, రవ్వ వేసి మళ్లీ మళ్లీ కలిపి.. మెత్తగా అయ్యాక.. కోలగా ఆకృతులు చేయాలి. వెడల్పాటి గిన్నెలో పంచదార, కొన్ని నీళ్లు, యాలకుల పొడి వేసి మరిగించాలి. ఈ పాకంలో పనీర్ చమ్ చమ్‌లను వేసి ఉడికించాలి. పావుగంట తర్వాత కుంకుమపువ్వు కలిపిన పాలు జతచేయాలి. మరో ఐదు నిమిషాలు ఉడికించి, సెగ తీసేయాలి. ఒక గంట అలా ఉంచితే.. పాకాన్ని పీల్చుకుంటాయి. ఇప్పుడు పాకం లోంచి తీసి.. కొబ్బరి తురుములో దొర్లించాలి. పైన సన్నగా తరిగిన డ్రైఫ్రూట్స్ చల్లితే.. నోరూరించే 'పనీర్ చమ్ చమ్' సిద్ధం.

షెఫ్ స్పెషల్

గుడ్డు, చికెన్ కలయికతో తయారయ్యే ప్రొటీన్ చిప్స్ ఎంతో రుచిగా ఉంటాయి. సాధారణ పెనంపైనే సులువుగా, వేగంగా వీటిని చేసుకోవచ్చు. కరకరలాడే స్నాక్స్ ఇష్టపడేవారికి ఇది బెస్ట్ ఛాయిస్!

ఇంట్లోనే చికెన్ ప్రొటీన్ చిప్స్

కావలసినవి: చికెన్ బ్రెస్ట్ పీస్- 300 గ్రా, గుడ్లు- 2, కారం, ఉల్లి, మిరియాల పొడులు- స్పూన్ చొప్పున, ఉప్పు- తగినంత, ఆలివ్ నూనె- 2 స్పూన్లు

తయారీ: చికెన్ ముక్కలను కడిగి, తడి లేకుండా తుడవాలి. వాటిని జార్‌లో వేసి.. గుడ్డుసొన, కారం, ఉప్పు, ఉల్లి, మిరియాల పొడులు జతచేసి మెత్తటి పేస్ట్‌లా అయ్యే వరకూ గ్రైండ్ చేయాలి. దాన్ని పైపింగ్ బ్యాగ్‌లోకి తీసుకోవాలి. స్టవ్ మీద దోశల పెనం పెట్టి, నూనె వేసి, పెనం అంతటా పరుచుకునేలా చేయాలి. ఇప్పుడు చికెన్ మిశ్రమాన్ని సన్నగా, బలపాల్లా ఒత్తుకోవాలి. అంటే.. అవి చూడటానికి కుర్‌కురే స్టిక్స్‌లా ఉండాలి. మందంగా ఉంటే.. సరిగ్గా ఉడకవు, లోపల పచ్చిగా ఉంటుంది. కాబట్టి వీలైనంత సన్నగా ఒత్తుకోవాలి. వాటిని తక్కువ సెగ మీద అటూ ఇటూ కదిలిస్తూ.. బంగారు రంగులోకి మారే వరకూ ఉంచి, తీసేయాలి. ఇక కరకరలాడే, చికెన్ ప్రొటీన్ చిప్స్‌ను తిని ఆనందించడమే తరువాయి.

బ్యాచిలర్స్ కిచెన్

బ్రెడ్ బిర్యానీ చేసేశా!

ఆదివారం సాయంత్రం.. ఆకలి దంచేస్తోంది. బయటికెళ్లి తిందామంటే మా జేబుల్లో చిల్లర తప్ప పెద్ద నోట్లేమీ లేవు. ఫ్రిజ్ తెరిచి చూస్తే నాలుగు బ్రెడ్ ముక్కలు, కొంచెం పెరుగు ఉన్నాయంతే. 'వీటితో ఏం చేయగలంరా? ఇవాళ మనం ఆకలితో పోయేట్టే ఉన్నాం' రూమ్మేట్ పవన్ నిరాశగా అన్నాడు. 'బ్రెడ్ బజ్జీ చేద్దాం' అన్నాన్నేను. అందరి ముఖాలూ వెలిగిపోయాయి. వెంటనే రంగంలోకి దిగిపోయా. ముందుగా శనగపిండిలో కొంచెం నీళ్లు పోసి కలిపా. బ్రెడ్‌ని ముక్కలుగా కట్ చేసి పిండిలో ముంచి, నూనెలో వేశా. అవి ఎంచక్కా వేగుతుంటే.. నా రూమ్మేట్స్ ఆనందంతో ఈలలేశారు. 'ఆకలికి ఆగలేకపోతున్నా.. రెండు నా ప్లేటులో వేసెయ్‌రా!' అన్నాడు శేఖర్. 'ఆగు.. అసలు సినిమా ఇంకా ఉంది' అని.. మరో కడాయిలో ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు, మసాలాలు వేసి గ్రేవీ తయారుచేశా. అందులో బ్రెడ్ బజ్జీలు వేసి, కొత్తిమీర చల్లి సెగ తీసేశా. అప్పటికే పవన్, శేఖర్ ప్లేట్లు పట్టుకొని రెడీగా ఉన్నారు. వేయగానే ఆబగా తిని.. 'టేస్ట్ అదిరిపోయిందిరా' అన్నారు. నా ఛాతీ ఉప్పొంగిపోయింది, నవ్వి కాలరెగరేశా. 'ఒరేయ్ షెఫ్పూ! నిన్నటి లాంటిదే మళ్లీ చేసిపెట్టరా' అంటూ మర్నాడు తయారయ్యారు. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో.. మరింత వెరైటీగా బ్రెడ్‌తో బిర్యానీ చేశా. ఇక మావాళ్లు.. నన్ను పొగడ్తలతో ముంచేయడమే కాదు.. కాలేజీలోనూ నా గురించి గొప్పలు చెప్పారు. వాళ్లు నాకు 'బ్యాచిలర్ షెఫ్' అని బిరుదిచ్చేసి, మా రూమ్‌ని చాట్‌భండార్‌గా మార్చేశారు.

– కమలాకర్, కరీంనగర్

పాఠక వంట

సాయంత్రం వేళ వేడివేడి చిరుతిండి కావాలనిపిస్తుంది. అందుకోసం.. తరచూ తినే ఆలూ బజ్జీ, ఉల్లి పకోడీ లాంటివి కాకుండా కొంచెం భిన్నంగా ఉండాలంటే.. 'చామాకు వడలు' చేసేయండి. ఇవెంతో రుచిగా ఉండి, అందరికీ నచ్చేస్తాయి.

నోరూరించే చామాకు వడలు

పాఠక వంట

కావలసినవి: చామాకులు- 6, శనగపిండి- కప్పు, బియ్యప్పిండి- 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు- తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద, కారం, జీలకర్ర, ధనియాల పొడులు- స్పూన్ చొప్పున, నువ్వులు- 2 స్పూన్లు, ఇంగువ- చిటికెడు, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: చామాకులను కడిగి, తొడిమెలు తీసేయాలి. వెనుక భాగంలో ఎత్తుగా కనిపిస్తున్న మధ్యలోని ఈనెను చాకుతో కోసి.. చదునుగా ఉండేట్లు చేయాలి. ఆకులు మరీ పెద్దగా ఉంటే సగానికి తుంచాలి. శనగపిండిలో బియ్యప్పిండి, ఉప్పు, వెల్లుల్లి ముద్ద, కారం, జీలకర్ర, ధనియాల పొడులు, ఇంగువ వేసి.. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండి కలపాలి. పిండి గట్టిగా ఉండాలి. వెడల్పాటి పళ్లెంలో చామాకును ఉంచి.. తగినంత పిండిని సమంగా పూసి, నువ్వులు చల్లాలి. దాని మీద మరో ఆకు ఉంచి అలాగే చేయాలి. అలా ఒకదాని మీద ఒకటి చొప్పున అన్నీ అయ్యాక.. గట్టిగా చాపలా చుట్టాలి. ఈ రోల్స్‌ను సుమారు పావుగంట సేపు ఆవిరి మీద ఉడికించాలి. చల్లారాక.. ముక్కలుగా కట్‌చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. నోరూరించే చిరుతిండి తయారైపోతుంది.

– సంగీతా మైస్కర్, హైదరాబాద్

మజారే.. మటన్ కారంపొడి!

కూరలెన్ని ఉన్నా.. రోటిపచ్చడి, కారప్పొడుల స్థానం ప్రత్యేకమైంది. పల్లీకారం, నువ్వుల కారం లాంటివి కాకుండా.. మటన్ కారంపొడి ఉందనుకోండి.. మజా వస్తుంది కదూ! ఇంకెందుకాలస్యం.. చేసేయండి మరి.

కావలసినవి: బోన్‌లెస్ మటన్- పావు కిలో, ఎండుమిర్చి- 20 (కారం తక్కువ తినేవారు 2 తగ్గించవచ్చు), ధనియాలు- రెండు టేబుల్ స్పూన్లు, జీలకర్ర- టేబుల్ స్పూన్, మిరియాలు- అర స్పూన్, వెల్లుల్లి రెబ్బలు- 15, కరివేపాకు- రెండు రెమ్మలు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు- పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ: మాంసం ముక్కల్లో కొన్ని నీళ్లు, పసుపు, ఉప్పు జతచేసి కుక్కర్‌లో 5 విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. ఆవిరి పోయి, మూత తీశాక ముక్కల్లో నీరుంటే.. పూర్తిగా ఇగిరిపోయే వరకూ సన్న సెగ మీదుంచాలి. ఆ ముక్కలను నూనెలో వేయించాలి. ముక్కలు బాగా వేగి, ముదురు రంగులోకి మారితేనే కారంపొడి ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి.. ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలను దోరగా వేయించి చల్లార్చుకోవాలి. ముందుగా ధనియాలు, జీలకర్ర, మిరియాలను గ్రైండ్ చేయాలి. అందులో ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు చేర్చి పొడి చేయాలి. చివరగా ఉప్పు, మటన్ ముక్కలను జతచేసి, మిక్సీని ఆన్ చేస్తూ, ఆపుతూ.. కొంచెం బరకగా ఉండేలా గ్రైండ్ చేయాలి. అంతే.. ఎంతో రుచిగా ఉండే మటన్ కారంపొడి తయారైపోతుంది. దీన్ని తడి లేని డబ్బాలో భద్రపరిస్తే.. రెండు వారాలు నిల్వ ఉంటుంది.

– వెంకటలక్ష్మి, హైదరాబాద్

తెలుగు విశ్వవిద్యాలయంలో త్వరలో కొత్త కోర్సులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: తెలుగు భాష కోసం గిడుగు రామ్మూర్తి చేసిన కృషికి కృతజ్ఞతగా భాషా పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, తెలుగు సంపద బెంగుళూరు సంస్థ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రాంగణంలో శనివారం భాషా దినోత్సవం నిర్వహించారు. తొలుత వైస్ ఛాన్స్‌లర్ డా.డి మునిరత్నం నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ త్వరలో విశ్వవిద్యాలయంలో జ్యోతిషం, యోగా, నృత్యం, సంగీతం తదితర కోర్సులు ప్రారంభిస్తామన్నారు. రేమిళ్ల మూర్తి మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచి తెలుగు ప్రాముఖ్యత తెలియజేయాలన్నారు. ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ భాషను మనమే కాపాడుకోవాలన్నారు. కొరియా, చైనా, జపాన్ తదితర దేశాల్లో వారి మాతృభాషతోనే అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. కళాగౌతమి వ్యవస్థాపకుడు బలుసు వెంకట సత్యనారాయణ, రిజిస్ట్రార్ ముసుగు శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో రెంటాల వెంకటేశ్వరరావు, దేవపరు నీలకంఠేశ్వరరావు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న వీసీ మునిరత్నం

తాగునీరా... ఆహారమా..?

● దోసకాయలపల్లిలో విద్యార్థుల అస్వస్థతపై ఆరా

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ మండలం దోసకాయలపల్లి వద్ద జీఎస్‌హెచ్ విద్యాసంస్థలో వివిధ ప్రాంతాలకు చెందిన 172 మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉంటున్నారు. శుక్రవారం ఉదయం అల్పాహారం తిన్న తరువాత కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమై వైద్య సేవలు ప్రారంభించారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు విద్యార్థులకు రక్త పరీక్షలు చేయడం, మందులు ఇవ్వడం, సెలైన్లు ఎక్కించడం తదితర సేవలు అందించారు.

వంటశాల, పరిసరాల తనిఖీ..

వంటశాలను, పదార్థాలను, సరకులను, అక్కడ వినియోగించే తాగునీరు, వంటలకు వాడుతున్న నీటిని పరిశీలించారు. ఆహార పదార్థాలు, నీటి నమూనాలను సేకరించారు. పోలీసు, రెవెన్యూ, వైద్యారోగ్య, విద్యా శాఖలకు చెందిన అధికారులు పరిశీలించారు. డీఎంహెచ్‌వో కోమలి, ఆర్‌ఐవో ఐ.శారద, డీఈవో కె.వాసుదేవరావు, ఎంఈవో టి.కుశలవదొర విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని డీఎంహెచ్‌వో వెల్లడించారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

చికెన్‌పై అనుమానం..

మైసూరు బజ్జీలు తిన్న విద్యార్థులు బుధవారం చికెన్ తిన్నారు. నిల్వ చేసిన మాంసమైతే, అది కూడా ప్రభావం చూపి ఉండొచ్చని, బజ్జీలు తినడంతో సమస్య వచ్చి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు.

పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

ఉన్నతస్థాయిలో సమీక్ష

మంత్రి కందుల దుర్గేష్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. హాస్టళ్లలో పారిశుద్ధ్యం, తాగునీటి ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సమీక్షించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరిస్థితిపై ఎంపీ ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, కలుషిత ఆహారం వల్లే జరిగిందా అనే కోణంలో ఆరా తీయాలని ఆదేశించారు.

కడియం ఉపాధ్యాయుడికి తెలుగు భాషా పురస్కారం

కడియం, న్యూస్‌టుడే: కడియం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు, సాహితీవేత్త చిలుకూరి శ్రీనివాసరావుకు తెలుగు భాషా పురస్కారం లభించింది. విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శనివారం పురస్కారాలు అందజేశారు. మంత్రి దుర్గేష్ చేతులమీదుగా రూ.25వేలు, జ్ఞాపిక అందుకున్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గిడుగు జయంతిని పురస్కరించుకుని పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. వివిధ ప్రక్రియలకు సంబంధించి చేసిన రచనలకు విశేషణ ఆదరణ లభించడంతో తనకు ఈ పురస్కారం వచ్చిందన్నారు.

శ్రీనివాసరావుకు పురస్కారాన్ని అందజేస్తున్న మంత్రి దుర్గేష్

పుష్కర ఏర్పాట్లపై క్షేత్రస్థాయి కసరత్తు

వి.ఎల్.పురం: గోదావరి పుష్కరాలకు చేపట్టాల్సిన ఏర్పాట్లకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయి కసరత్తు మొదలుపెట్టారు. శనివారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి.నరసింహకిషోర్, జేసీ మేఘాస్వరూప్, పుష్కర ప్రత్యేకాధికారి మహేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు.

రాజమహేంద్రవరంలోని కోటిలింగాలఘాట్‌కు వెళ్లే మార్గాలు, పరిసరాలు, ఉమాకోటిలింగేశ్వరస్వామి దేవస్థానం, లూథర్‌గిరి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆర్ట్స్ కళాశాల వద్ద చేపట్టనున్న ఏర్పాట్లపై చర్చించారు. ఆయా ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు, పార్కింగ్, బస్సుల నిర్వహణ, నడక మార్గాలు, క్యూలైన్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పుష్కరాల సమయంలో భక్తుల తాకిడికి అనుగుణంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ● పుష్కర ఘాట్‌లు, ప్రముఖ ఆలయాలు, రవాణా, పార్కింగ్, పుష్కర నగర్‌లు, రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేసేందుకు ముందస్తుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ● పుష్కర స్నానాలాచరించేందుకు వచ్చే భక్తులకు లూథర్‌గిరి, ఆర్ట్స్ కళాశాల మైదానాల వద్ద షటిల్ బస్సుల కోసం తాత్కాలిక బస్టాండ్లు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ● ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి పుష్కరఘాట్‌లు, దేవాలయాల వద్ద క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

జోనల్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002. మరియు బ్రాంచ్ ఆఫీస్: విజయవాడ-4.
జోనల్ కార్యాలయం: డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురు, పవర్‌పేట, ఏలూరు-534002, మరియు బ్రాంచ్ ఆఫీస్ : తాడేపల్లిగూడెం

శ్రీ వెల్లంకి సాయి ఈశ్వర్ గారికి చెందిన స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **27-08-2026** వ తేదీన జారీ చేసిన విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 ఆర్/డబ్ల్యు 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ ఋణ విముక్తి హక్కు వినియోగించుటలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడినది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-ఋణ గ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించబడిన స్థిరాస్తులు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అలా", "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అది" ప్రాతిపదికన **ది.15-09-2026** వ తేదీన ఉ॥ 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకూ విక్రయించబడును. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **ది.08-03-2024** నాటికి బకాయిసొమ్ము **రూ.82,84,162/- (అక్షరాల ఎనభై రెండు లక్షల ఎనభై నాలుగు వేల నూట అరవై రెండు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు మరియు ఇతరు ఋసుములు వసూలు కోసం ఈ విక్రయం జరుగుతుంది. దీనికి సంబంధించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

అగ్రిమెంట్ నెం. **TDPLMTF1603210002**

ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా:

1) **వెల్లంకి సాయి ఈశ్వర్, తండ్రి : గంగాధర ప్రసాద్,** డి.నెం.3-25, లలిత పరమేశ్వరీ మెమోరియల్ ప్రైవేట్ ఐటిఐ, నల్లజర్ల, పశ్చిమ గోదావరి జిల్లా-534112.
2) **వెల్లంకి గంగాధర ప్రసాద్, తండ్రి : కృష్ణారావు,** డి.నెం.3-25, కాలేజి రోడ్డు దగ్గర, నల్లజర్ల, పశ్చిమ గోదావరి జిల్లా-534112.
3) **నూని అచ్యుత రామయ్య, తండ్రి : సత్యనారాయణ,** డి.నెం.1-47-22/1, ఆర్.టి.సి బస్టాండ్ ఎదురుగా, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101.

స్థిరాస్తి వివరణ: (వెల్లంకి సాయి ఈశ్వర్ గారికి చెందిన ఆస్తి) : (దస్తావేజు నెం.2048/2011 నందలి ఐటమ్ నెం.01 ఆస్తి) : పశ్చిమ గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అనంతపల్లి సబ్ జిల్లా, నల్లజర్ల గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్, డి.నెం.3-25 దగ్గర, ఆర్.యస్ నెం.296/5 సందలి మెట్ట భూమి ఎ.2.06 సెంట్లు, అందులోని ఎ.0.11 సెంట్లు లేదా 533 చ॥గ॥ల విస్తీర్ణం స్థలము అందులోని ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి **హద్దులు: తూర్పు:** వెల్లంకి వరలక్ష్మీ యొక్క స్థలం, **దక్షిణం:** 60 గజాల వెడల్పు గల రోడ్డు, **పడమర:** పుంత, **ఉత్తరం:** విడియాల సత్యనారాయణచే విక్రయించబడిన ఆస్తి.

తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.యం.డి. మొత్తం	ఇ.యం.డి. చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.యం.డి. చెల్లించు తేది	ఆస్తి తనిఖీ చేయు తేది
TDPLMTF1603210002	రూ.69,27,680/- (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల ఎనభై రూపాయలు మాత్రమే)	రూ.6,92,768/- (అక్షరాల ఆరు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో డి.డి. రూపంలో చెల్లించగలరు.	రూ.15,000/-	15-09-2026	12-09-2026	10-09-2026
					సంప్రదించవలసిన వ్యక్తి: అధీకృత అధికారి: కె.వై. విఘ్నేశ్వరరావు, ఫోన్: 8074244674		

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్ సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్,** సంప్రదించాల్సిన వ్యక్తి **శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్‌నెం.9833922941,** మెయిల్ ఐడి: **gaurav.n@samil.in** నందు సంప్రదించవచ్చును మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా వివరాల కోసం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, శ్రీ కె.వై. విఘ్నేశ్వరరావు, ఫోన్: 8074244674** నందు ఆఫీసు పనిదినములలో సంప్రదించవచ్చును.

మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. అన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్: (**https://eauctions.Samil.in/home**)ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరములకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

గమనిక: ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీ నాటి పేరు మార్పును అనుసరించి ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : ఏలూరు, తేది : **30-08-2026** — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బస్టాండ్లలో సౌకర్యాల మెరుగుకు చర్యలు: ఆర్టీసీ ఈడీ

వి.ఎల్.పురం: రానున్న గోదావరి పుష్కరాలకు జిల్లాలోని అన్ని బస్టాండ్లలో సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీసీ విజయవాడ జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) బి.విజయరత్నం తెలిపారు. శనివారం రాజమహేంద్రవరం, కొవ్వూరు డిపోలను పరిశీలించారు. బస్టాండ్లలో ప్రయాణికులకు ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన సదుపాయాలు, తిప్పుతున్న సర్వీసులు, బస్సుల నిర్వహణ, డ్రైవర్లు, కండక్టర్ల ప్రవర్తన తదితర అంశాలపై ఆరా తీశారు. రాజమహేంద్రవరం డిపో ఆవరణలో విద్యుత్తు బస్సుల నిర్వహణకు చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ డిపో నిర్మాణ పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు విద్యుత్తు బస్సులు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పనులు వేగవంతం చేయాలన్నారు. స్థానిక డీపీటీవో కార్యాలయంలో జిల్లాలోని నాలుగు ఆర్టీసీ డిపోల మేనేజర్లు, కార్గో పార్సిల్ రవాణా, మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి పుష్కరాల కార్యాచరణపై చర్చించారు. మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) వై.ఎస్.ఎన్.మూర్తి, డిప్యూటీ సీఎంఈ ఎస్.కె.రవిశంకర్, డిపో మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్లు, అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం

92.7 FM Rajamahendravaram (92.7 Mee FM)

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

రాజమహేంద్రవరం

నర్సరీలు పచ్చదనానికి ప్రతీకలు

కడియం, న్యూస్‌టుడే: కడియం నర్సరీలు పచ్చదనానికి ప్రతీకలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కొనియాడారు. ఆయన కడియపులంకలోని శ్రీసత్యదేవా నర్సరీని శనివారం సందర్శించారు. ఆయనకు నర్సరీ అధినేత పుల్లా ఆంజనేయులు(అబ్బులు), రాజశేఖర్, వీరబాబు మొక్కను అందించి స్వాగతం పలికారు. వేల రకాల పండ్ల, వాణిజ్య సమాహార కేంద్రాలుగా నర్సరీలను తీర్చిదిద్దుతున్న రైతుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. రామాయణ ఇతివృత్తాన్ని ప్రతిబింబించే సీత, రాముడు, లక్ష్మణ, హనుమ పలాల రకాల మొక్కలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని తరాలకు కడియం నర్సరీలు ఆదర్శం కావాలన్నారు.

డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు మొక్క అందిస్తున్న రైతు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1
మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక తాడితోట కాలువల్లో పూడికలు తొలగించడం లేదు - కిరణ్‌కుమార్

సమస్య: లలితానగర్ కాలువల్లో పూడిక పేరుకుపోయింది. - లావణ్య

సమస్య: సుబ్బారావునగర్ కాలువల్లో పూడిక తొలగించడం లేదు. - శ్రావణి

సమాధానం: కాలువల ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటాం. - వినూత్న, ఎంహెచ్‌వో

పొదుపు మహిళలకో బ్రాండ్..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సభ్యులైన పొదుపు మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలను పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి ఆన్‌లైన్‌ను వేదికగా చేసుకుంది. స్థానిక వస్తువుల ప్రాధాన్యం దేశవ్యాప్తంగా తెలుసుకునేలా ఆన్‌లైన్ విక్రయాలు ప్రారంభించింది. 'స్వయం ఏపీ' పేరుతో ప్రత్యేక బ్రాండ్‌ను ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు నెలలో కొత్త బ్రాండ్ పేరుతో మార్కెటింగ్ చేస్తున్నారు.

పిండి వంటలు సైతం

సంప్రదాయ పిండి వంటలకు జిల్లా పెట్టింది పేరు. ఇక్కడ తయారు చేసే వంటకాలకు విదేశాల్లో కూడా గిరాకీ ఉంది. పచ్చళ్లకూ ఆ స్థాయిలోనే డిమాండ్ ఉంది. సీజన్‌లో ఆవకాయ, తొక్కుడు పచ్చళ్లతోపాటు ఇటీవల నాన్ వెజ్ పచ్చళ్లు కూడా తయారు చేస్తున్నారు. మిల్లెట్లు, డ్రైఫ్రూట్సుతో వివిధ రకాల వంటకాలు చేస్తున్నారు. ఇక నుంచి వాటిని ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. నగరంలో మేదరపేటలో వెదురు వస్తువులను ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. లేపాక్షిలో వినియోగించే వెదురు మెటీరియల్, పాలకొల్లు ... చేసే బొమ్మలు గ్రామీణ ప్రాంతాల్లో తయారు చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

- బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి యూనిట్లను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.
- ఇప్పటి వరకు 1008 రకాల వస్తువులను తయారు చేసి విక్రయిస్తున్నారు.
- వీటిలో ప్రాచుర్యం కలిగిన వాటిని గుర్తించి ఆన్‌లైన్ విక్రయాలకు ఎంపిక చేస్తున్నారు.
- నార, జనపనారతో చేసే వస్తువులు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ప్లేట్లు, గ్లాసులు ఎక్కువగా ఇక్కడే తయారు చేస్తున్నారు.
- రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో 25 సూక్ష్మ పరిశ్రమలు డ్వాక్రా సంఘాల ఆధీనంలో ఉన్నాయి.

నాణ్యత ఉంటేనే..

స్వయం ఏపీ బ్రాండ్‌తో పట్టణ పొదుపు మహిళలు తయారు చేసే వస్తువులను మెప్మా విభాగం పరీక్షలు నిర్వహిస్తుంది. ప్రధానంగా వివిధ వంటకాలు, మిల్లెట్లు, వివిధ రకాల పొడులు మెప్మా ప్రధాన కార్యాలయానికి పంపిస్తారు. అక్కడ నుంచి ల్యాబ్‌కు తరలిస్తారు. నాణ్యత ప్రమాణాలు పరీక్షించిన తర్వాతే ఆన్‌లైన్ విక్రయాలకు అనుమతిస్తున్నారు.

ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా నార వస్తువుల తయారీ

శిక్షణ.. అవగాహన

ఆన్‌లైన్ వెబ్‌సైట్, యాప్‌లపై మహిళలకు అవగాహన లేకపోవడం, వారి ఉత్పత్తులను కనీస స్థాయిలో కూడా ప్రచారం చేసుకోలేకపోవడంతో ఆన్‌లైన్ మార్కెటింగ్‌లో వెనుకబడ్డారు. వీరికి సరైన శిక్షణ ఇచ్చి, వారు తయారు చేసే ఉత్పత్తులను విస్తృతంగా మార్కెటింగ్ చేసే విధంగా అవగాహన కల్పించడమే ప్రధాన ధ్యేయం. మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా స్వయం ఏపీ పేరుతో బ్రాండ్‌ను తెరపైకి తెచ్చారు.

యువత మత్తుకు బానిస కావొద్దు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): యువత మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఈగల్ విభాగం సీఐ మీసీ సూర్యమోహన్ సూచించారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఖైదీలకు ఈగల్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గంజాయి కేసుల్లో ఇరుక్కుంటే జీవితం నాశనం అవుతుందన్నారు. గంజాయి అక్రమ రవాణా, మత్తుకు దూరంగా ఉండాలన్నారు. జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ మాట్లాడుతూ గంజాయి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు వెల్డింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామన్నారు.

దామెర్ల ఆర్ట్‌గ్యాలరీలో కూర్మ్డే విగ్రహం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్ర చిత్రకళా రంగాన్ని ప్రోత్సహించిన ఓ.జె.కూర్మ్డే విగ్రహాన్ని దామెర్ల ఆర్ట్‌గ్యాలరీలో ఏర్పాటు చేస్తున్నట్లు మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి మాదేటి రవిప్రకాశ్ వెల్లడించారు. నాటి ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపల్ కూర్మ్డే వర్ధంతి సందర్భంగా శనివారం ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన కార్యక్రమంలో రవిప్రకాశ్ మాట్లాడుతూ కూర్మ్డే, మాదేటి రాజాజీ విగ్రహాలు సిద్ధం అవుతున్నాయన్నారు. దామెర్ల రామారావుతో సహా ఎందరో చిత్రకారులను ప్రోత్సహించిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. సన్నిధానం శాస్త్రి, చిత్రకొండ ఎన్.లక్ష్మి, మాదేటి గౌరి పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా గ్రామీణ నియోజకవర్గం

అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే గోరంట్ల, తదితరులు

కోలమూరు(కడియం), న్యూస్‌టుడే: అభివృద్ధిలో గ్రామీణ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. కోలమూరు, కొంతమూరు, రాయుడుపాకల ప్రాంతాల్లో సుమారు రూ. 3.52కోట్లతో సీసీ రహదారులు, డ్రెయిన్ల పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడారు. కోలమూరు పంచాయతీ అఫిషియల్ కాలనీలో రూ. 1.52కోట్లతో సీసీ రహదారులు, డ్రెయిన్లు, రూ. 2కోట్లతో ప్రకాశం ఎంప్లాయిస్ కాలనీ వద్ద సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు స్థానిక కూటమి నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. రానున్న పుష్కరాల నాటికి కొంతమూరు, కాతేరు రహదారిలో విస్తరణ పనులు చేపట్టి రెండు దారులుగా సెంట్రల్ లైటింగ్‌తో నిర్మాణం చేపడతామన్నారు. గ్రామాల్లో మౌలికవసతుల కల్పనే లక్ష్యంగా కూటమి సర్కారు అడుగులు వేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు.

నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందిస్తున్న రఘునరేష్ తదితరులు

కాపునాడు నూతన కార్యవర్గం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: దేవీచౌక్‌లోని కాపునాడు కార్యాలయంలో శనివారం నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేశామని ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘునరేష్ తెలిపారు. కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు అర్జ రామకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు గంటా లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నియామకాలు జరిగాయన్నారు. జాయింట్ సెక్రటరీ ముమ్మిడి వీరబాబు, మహిళా విభాగం ఉభయ గోదావరి జిల్లా అధ్యక్షురాలు కొత్తపల్లి భాగ్యలక్ష్మి, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షురాలు బసవ సూర్యకుమారి, ఉపాధ్యక్షురాలు గగన, రాజమహేంద్రవరం నగర అధ్యక్షురాలు గోపిశెట్టి విజయలక్ష్మిలకు నియామక పత్రాలు అందించామన్నారు.

ఒడిశాలో తెలుగు రైతులకు ఊరట : ఎంపీ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : ఒడిశా రాష్ట్రంలో వరిసాగు చేస్తున్న తెలుగు రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అంగీకరించడంతో సుమారు 50 వేల మంది తెలుగు రైతులకు ఊరట లభించిందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అక్కడ తెలుగు రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోలు సమస్యలకు పరిష్కారం లభించడంపై శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పెదపూడి మండలానికి చెందిన పలువురు రైతులు ఒడిశాలో వరిసాగు చేస్తున్నారని వారు పండించిన ధాన్యాన్ని అక్కడి ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒడిశాలోని సంబంధిత మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి తెలుగు రైతుల ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అంగీకరించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మాతృభాష.. సంస్కృతికి జీవనాడి

● ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

రాజమహేంద్రి మహిళా కళాశాలలో ...

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : తెలుగుభాష మన సంస్కృతి, సంప్రదాయాలకు జీవనాడి అని జిల్లా అగ్నిమాపకాధికారి మార్టిన్ లూథర్‌కింగ్ అన్నారు. ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అమ్మనుడి' వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాషను రక్షించడం ప్రతి తెలుగు వారి బాధ్యతన్నారు. జిల్లా సహాయ అగ్నిమాపకాధికారి పేరూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ టెక్నాలజీ మారొచ్చు.. కాలం మారొచ్చు.. తల్లి ఒడిలో నేర్చుకున్న అమ్మ భాషను మరిచిపోతే మన మూలాలను మనమే విస్మరించినట్లు అవుతుందన్నారు. ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం, పి.వి.బి.సంజీవరావు తదితరులు మాట్లాడారు. ❖ తెలుగు వ్యవహార భాషకు గిడుగు రామ్మూర్తి పంతులు ఊపిరి పోశారని ఆంధ్రప్రదేశ్ శాసనసభ రిపోర్టర్ పసుమర్తి అపర్ణ అన్నారు. సి.పి.బ్రౌన్ మందిరంలో నిర్వహించిన వేడుకలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ❖ కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డి.రుద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో తెలుగు శాఖాధిపతి జి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ❖ రాజమహేంద్రి మహిళా కళాశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి నివాళి అర్పించారు. ❖ ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

క్రీడలతో ఆరోగ్యం

ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎస్‌కేవీటీ ప్రిన్సిపల్ తదితరులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డి.రుద్ర ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవం శనివారం నిర్వహించారు. పిడింగొయ్యి ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఎస్.ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడా రంగానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఛార్జి పి.ఉషారాణి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. ఫిజికల్ డైరెక్టర్లు వై.సుధారాణి, ఎ.నాగు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. ◆ ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్, సైన్స్, యోగా విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం మాట్లాడారు.

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడ, మాతృభాషా దినోత్సవాలను నగరంలో ఘనంగా నిర్వహించారు. ◆ స్థానిక ఎస్‌కేవీటీలో జరిగిన కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు ఎంఈఓ ఎంవీఎం సుబ్రహ్మణ్యం పూలమాలవేసి నివాళి అర్పించారు. ◆ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహాలకు నన్నయ వర్సిటీ రిజిస్ట్రార్ కేవీ స్వామి, రుడా ఛైర్మన్ బి.వెంకటరమణ చౌదరి, డీఎస్పీ ఎ.సుభాష్, ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.

క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న నన్నయ వర్సిటీ రిజిస్ట్రార్ కేవీ స్వామి, రుడా ఛైర్మన్ వెంకటరమణ చౌదరి తదితరులు

బలవంతపు మత మార్పిడులను అడ్డుకోవాలి

కడియం: ఏఈ నూకరాజు కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసిన షేక్‌సాధిక్‌ఖాన్‌ను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు ధ్వజమెత్తారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కడియం దేవిసెంటర్ వద్ద ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. బలవంతపు మత మార్పిడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉండాలన్నారు.

మహిళపై సామూహిక అత్యాచారం

విజయవాడ : మద్యం మత్తులో ఇంటికి వచ్చిన మహిళపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడిన ఘటన విజయవాడ వాంబే కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరం సమీపంలో ఓ ప్రాంతానికి చెందిన మహిళ(35)కు భర్త, ఒక కుమారుడు ఉన్నారు. నాలుగేళ్లుగా విజయవాడ వాంబే కాలనీలోని సీబ్లాక్ సమీపంలో ఓ గది అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం హిజ్రాలతో భిక్షాటన చేస్తూ నివసిస్తున్నారు. శనివారం రాత్రి తన స్నేహితురాలైన ఓ హిజ్రా జన్మదిన వేడుకల నిమిత్తం వాంబే కాలనీలోని సీబ్లాక్‌కు వెళ్లారు. బాధితురాలు మద్యం మత్తులో పడిపోవడంతో ఆమె మిత్రుడైన సాయి ఆమెను ఇంట్లో దింపి, వెళ్లిపోయారు.. రాత్రి ఒంటి గంట సమయంలో లింగాలపల్లి సాయికుమార్, షేక్.రహ్మతుల్లాలు బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆమెను విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నున్న సీఐ అహ్మద్ అలీ విలేకర్లతో మాట్లాడుతూ నిందితులను గాలించే పనిలో ఉన్నామన్నారు.

బాలుడిపై దాడి ఘటనలో నలుగురిపై కేసు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం) : తాగడానికి డబ్బులడితే లేవన్నందుకు ఓ బాలుడిపై నలుగురు యువకులు దాడి చేసిన ఘటన ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. తాడితోటకు చెందిన నాగాబత్తుల తేజ(16) అదే ప్రాంతానికి చెందిన నల్ల బాలు, నవీన్, బాను, లోకేష్‌తో పరిచయం ఉంది. ఈ నెల 28న సాయంత్రం మద్యం తాగేందుకు నలుగురు ఆ బాలుడిని డబ్బులు అడిగారు. తన వద్ద లేవని చెప్పడంతో దాడి చేసి గాయపర్చారు. దీనిపై బాలుడి మేనమామ కొర్రా అజయ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నగరంలోని సీతంపేటకు చెందిన రోహిత్ మాతృశ్రీ కళాశాల సమీపంలో స్నేహితుడు దుర్గాశంకర్‌తో కలిసి రోడ్డుపై దుకాణానికి వెళ్తుండగా ఓ ద్విచక్ర వాహన దారుడు వెనుక నుంచి ఢీకొన్నాడు. ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. మూడోపట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు

స్వచ్ఛ నగరం.. కార్యాచరణ శూన్యం..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అక్టోబరు 2 నాటికి స్వచ్ఛత నగరాల సాధన దిశగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో డంపింగ్ యార్డుల్లో నిల్వ ఉన్న చెత్తను తొలగించాల్సి ఉంది. తాజాగా మున్సిపల్ మంత్రి నారాయణ సైతం రాజమహేంద్రవరం డంపింగ్ యార్డును పరిశీలించారు. చెత్తను రీ సైక్లింగ్ చేసి డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డులో యంత్రాల సహాయంతో రీ సైక్లింగ్ చేయాల్సి ఉంది. ప్రధానంగా ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి సారించాలి.

మొక్కుబడిగా చెత్త నిర్వహణ

✪ చెత్త నిర్వహణలో భాగంగా తడి-పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది. ✪ తడి చెత్తలో వచ్చే వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చు. ✪ పొడి చెత్తలో వచ్చే ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల వచ్చే అనర్థాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవల్సి ఉంది. ✪ దీని వినియోగం వల్ల వచ్చే నష్టాలపై ప్రజలకు వివరించడంలో యంత్రాంగం విఫలమైంది. ✪ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా నార, వస్త్ర ఇతర మెటీరియల్‌తో చేసిన వస్తువులు మాత్రమే వినియోగించాల్సి ఉంది. దీనికి సంబంధించి ప్రచారం లేదు. ✪ నగరంలో ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగంపై నామమాత్రంగా దాడులు చేస్తున్నారు. ✪ దీనికి సంబంధించి ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు రోజువారీ విధుల్లో నిమగ్నమైపోతున్నారు.

డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త

కానరాని స్ప్రేయింగ్

రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ప్రతిష్ఠాత్మకంగా పురపాలికల్లో డ్రోన్ స్ప్రేయింగ్ ప్రారంభించింది. దోమల నివారణకు డ్రోన్‌లతో ఖాళీ ప్రదేశాలు, నీరు నిల్వ ఉండే చోట్ల లార్వాను చంపేందుకు మందును స్ప్రేయింగ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే ప్రాజెక్టులో రాజమహేంద్రవరం ఎంపికైంది. ప్రస్తుతం అర్బన్‌లో ఎక్కడా పూర్తి స్థాయిలో స్ప్రేయింగ్ జరగడం లేదు. నగరంలో మొత్తం 96 సచివాలయాలు.. 36 మురికివాడ ప్రాంతాలు ఉన్నాయి. వారానికి ప్రతి డివిజన్‌లో రెండు సార్లు ఈ ప్రక్రియ జరగాల్సి ఉంది.

కాగితాల్లోనే హోం కంపోస్టు

తడి పొడి చెత్త సేకరణలో భాగంగా ఇంటింటా మూడు డబ్బాలు పంపిణీ చేశారు. బ్లూ, రెడ్ బిన్‌లలో తడి-పొడి చెత్తను వేయాల్సి ఉంది. గ్రీన్ డబ్బాలో చెత్తను రసాయనాలతో కలిపి నిల్వ చేస్తే.. సేంద్రీయ ఎరువు తయారవుతుంది. కూరగాయల వ్యర్థాలు, పండ్ల తొక్కలు ఇవన్నీ కలిపి నిల్వ చేస్తే ఎరువు తయారవుతుంది. వాటిని ప్యాకింగ్ చేస్తే తిరిగి నగరపాలక సంస్థ కొనుగోలు చేస్తుంది. ఈ ప్రక్రియ అర్బన్‌లో ఇంకా ఆరంభం కాలేదు. వీటితోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు

ప్రచార కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి, వైద్యాధికారులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: మానవ అవయవాల్లో కళ్లు ఎంతో కీలకమైనవని, మరణానంతరం నేత్రదానం ద్వారా చూపులేనివారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు సంబంధించి ప్రచార బ్యానర్లు, కరపత్రాలను శనివారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేత్రదానం, నేత్ర సంరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు ఏటా ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యఆరోగ్య అధికారి కోమలి, ప్రోగ్రాం మేనేజర్ ఎం.తనుజా ఫణికుమారి, అంధత్వ నియంత్రణ సంస్థ జిల్లా ప్రోగాం మానిటరింగ్ అధికారి(డీపీఎంవో) శ్రీవల్లి, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు
రాజమండ్రి, దానవాయిపేట, 46-10-43, 1వ క్రాస్ రోడ్, Opp. చిన్న గాంధీ బొమ్మ స్ట్రీట్, ప్రసాద్ దంత వైద్యశాల బిల్డింగ్‌లో 1వ అంతస్తు కమర్షియల్ స్పేస్
1450 Sft. Ready to Occupy with nice interior
(Any commercial establishments)
కాల్ : 94403 28334 93913 12225

పాఠశాల బస్సును ఢీకొన్న ఆటో

● ముగ్గురికి గాయాలు

ప్రమాదంలో గాయపడిన మహిళకు చికిత్స చేస్తున్న వైద్యులు

ధవళేశ్వరం, కంబాలచెరువు, న్యూస్‌టుడే: ఓ ఆటో పాఠశాల బస్సును ఢీకొట్టిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బొమ్మూరు పోలీసులు, స్థానికుల వివరాల మేరకు శ్రీకృష్ణపట్నానికి చెందిన ఇద్దరు మహిళలు ఆటోలో శనివారం సాయంత్రం రాజమహేంద్రవరం వస్తున్నారు. డీటీసీ కూడలి సమీపంలోకి వచ్చే సరికి ఎదురుగా ఉండే వాహనం సడన్ బ్రేకు వేయడంతో ఆటోను పక్కకు తిప్పగా ఎదురుగా వస్తున్న పాఠశాల బస్సును ఢీకొంది. బస్సులో విద్యార్థులు ఎవరూ లేరు. ఈ ఘటనలో భద్రమ్మ, సీత అనే మహిళలతో పాటు ఆటో డ్రైవర్ రాజన్న గాయపడ్డారు. వీరిని స్థానికులు రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తరలించారు. సీత తలకు తీవ్ర గాయాలతో పాటు ఎముక విరిగింది. భద్రమ్మకు ప్రాథమిక చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రక్తపు గాయాలైన రాజన్న చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారని జీజీహెచ్ వైద్యులు తెలిపారు.

'కళాకారుల సంక్షేమాన్ని విస్మరించిన సర్కారు'

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కళాకారులు

టి.నగర్, న్యూస్‌టుడే: సాంస్కృతిక రంగాన్ని సర్కారు విస్మరిస్తోందని ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రనాయక్ ఆరోపించారు. శనివారం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కళాకారుల సమస్యలపై నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కళారంగంపై పాలకవర్గాలకు స్పష్టమైన విధానం లేదని విమర్శించారు. బడ్జెట్‌లో కళారంగానికి రూ 500 కోట్లు కూడా కేటాయించలేదన్నారు. ప్రాచుర్యం పొందిన కళాఖండాలు కనుమరుగైపోతున్నాయన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. సంఘం ప్రతినిధి లక్ష్మణరావు మాట్లాడుతూ గోదావరి, కృష్ణ పుష్కరాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కోశాధికారి పిచ్చయ్య మాట్లాడుతూ చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి కళారంగం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు రాంబాబు, భాస్కరరావు, సత్యనారాయణ, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శనివారం 11వ డివిజన్ పరిధిలో రూ 15 లక్షల వ్యయంతో చేపట్టిన కాలువల విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో ముంపు సమస్య ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టామన్నారు. రహదారుల విస్తరణ, కల్వర్టుల నిర్మాణం, కాలువల అభివృద్ధికి ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు మన వార్డులో -మన ఆదిరెడ్డి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

WANTED
Teaching Staff for Kondaguntur Campus
✦High School Social & N.S
✦ Pre Primary Teachers
St. DonBosco's Group of Schools
94408 97144
95026 90900

భర్త దాడి చేశాడని ఫిర్యాదు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం) : భర్త దాడి చేసి గాయపర్చాడని కోరుకొండ మండలంలోని దోసకాయలపల్లికి చెందిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. దోసకాయలపల్లికి చెందిన కొల్లపు రాణి, శ్రీను దంపతులు. 28న రాజమహేంద్రవరంలోని క్వారీ ప్రాంతంలోని బంధువులు ఇంటికి రాణి వచ్చారు. తనకు చెప్పకుండా ఎందుకెళ్లావంటూ భర్త ఆమెపై దాడి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

నిబంధనలు పట్టవా

ఆర్టీసీ కాంప్లెక్స్ మార్గంలో భారీ లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఇది. నగరంలో కొందరు చోదకులు రహదారి నిబంధనలను ఏ మాత్రం పాటించడం లేదు. వాహనాల సామర్థ్యానికి మించి సరకులను తరలిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇలా సామగ్రిని తరలించేటప్పుడు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి, ఇలాంటి ప్రయాణాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

అపరిశుభ్రంగా వెంకటేశ్వర మార్కెట్

నగరంలో నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతమైన వెంకటేశ్వర జనరల్ మార్కెట్‌లో పారిశుద్ధ్యం పడకేసింది. పాలిథీన్ వ్యర్థాలు పేరుకుపోయి వాటిలో పందులు సంచరిస్తున్నాయి. కాలువల్లో చెత్త మేట వేయడంతో మురుగు పారని పరిస్థితి. ఆ ప్రాంతమంతా పూర్తిగా నాచు పట్టి దుర్వాసన వెదజల్లుతోంది. సంబంధిత అధికారులు స్పందించి, పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్రకటన

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., రాజమహేంద్రవరం, జాం పేట బ్రాంచ్ మేనేజర్ గారి సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా : రాజమహేంద్రవరం కంబాలపేట కాపురస్తులు బల్లికొండ అశోక్ కుమార్ వగైరాలు, పై రాజమండ్రి ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., జాం పేట బ్రాంచ్ లో ఆస్తిని తనఖా (Mortgage) చేసి ఋణం తీసుకునివున్నారు.

సదరు బల్లికొండ అశోక్‌కుమార్ గారు 14-7-2019 న స్వర్గస్తులయ్యారు. దివంగత బల్లికొండ అశోక్ కుమార్ గారికి ఈ క్రింది ముగ్గురు అనగా 1. బల్లికొండ శ్రీదేవి రామ కుమారి 2. బల్లికొండ జగదీష్ కుమార్ 3. బల్లికొండ మోహన్ కుమార్ ఏకైక చట్టబద్ధ వారసులు మరియు వారసత్వ హక్కుదారులనియు వారు మినహాయించి, సదరు ఆస్తిపై గానీ, ఆస్తికి సంబంధించిన పత్రాలపై గానీ హక్కు లేదా క్లెయిమ్ చేయగల ఇతర వ్యక్తులు ఎవరూ లేరని అని తెలుపుతూ ది. 1-8-2026 అఫిడవిట్ ఇచ్చివున్నారు కావున ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పైన తెలిపిన విషయము పై ఇతరులకు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలో రాతపూర్వకముగానూ మరియు తగిన ఆధారాలతో అట్టి అభ్యంతరములు సదరు బ్యాంకు వారికి గానీ, క్రింద తెలిపిన ప్లీడరు గారికి గానీ తెలియజేయ వలసినదిగా కోరడమైనది.

Erra. V.R.V. Bindu, అడ్వకేట్
61-11-3B, PNT కాలనీ, రాజమహేంద్రవరం-3

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

కాపునాడు నూతన కార్యవర్గం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: దేవీచౌక్‌లోని కాపునాడు కార్యాలయంలో శనివారం పలువురు నూతన కార్యవర్గానికి నియామకాలు అందజేశామని ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘునరేష్ తెలిపారు. కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు అర్జ రామకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు గంటా లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నియామకాలు జరిగాయన్నారు. జాయింట్ సెక్రటరీ ముమ్మిడి వీరబాబు, మహిళా విభాగం ఉభయ గోదావరి జిల్లా అధ్యక్షురాలు కొత్తపల్లి భాగ్యలక్ష్మి, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షురాలు బసవ సూర్యకుమారి, ఉపాధ్యక్షురాలు గగన, రాజమహేంద్రవరం నగర అధ్యక్షురాలు గోపిశెట్టి విజయలక్ష్మిలకు నియామక పత్రాలు అందించామన్నారు.

పిల్లలకు సులువుగా అర్థమయ్యేలా బోధన

రాజానగరం: బోధనలో టీఎల్ఎంకు ప్రాధాన్యం ఇవ్వాలని, వినూత్న బోధనా పద్ధతుల ద్వారా అర్థమయ్యే రీతిలో బోధించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి వై.లక్ష్మణకుమార్ సూచించారు. రాజానగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. లక్ష్మణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలన్నారు. శనివారం జిల్లాలో 22 స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నారని, 43 కాంప్లెక్స్‌ల్లో ఎస్జీటీలకు సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంగ్లీషు, హిందీ సబ్జెక్టులకు చెందిన ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ఆందోళన.. ఆవేదన..

కోరుకొండ, న్యూస్‌టుడే: అంతా బాగానే ఉన్నారు. హఠాత్తుగా వాంతులు.. విరోచనాలు.. అందరికీ దాదాపు అదే సమస్య. ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. ఒకరి తర్వాత ఒకరు అస్వస్థతకు గురయ్యారు. దోసకాయలపల్లిలోని జీఎస్‌హెచ్ విద్యాసంస్థల హాస్టల్‌లో అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో కొందరు ఆవేదన చెందారిలా..

విద్యాసంస్థలోని వంటశాలను తనిఖీ చేస్తున్న అధికారులు

కడుపునొప్పితో బాధ పడ్డా..

ఉదయం మైసూర్ బొండాలు తిన్న తరువాత కడుపు నొప్పి వచ్చింది. బాగా పెరగడంతో తట్టుకోలేకపోయాను. మధ్యాహ్నం తరువాత ఇబ్బందిగా ఉందని చెప్పాను. దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ పరీక్షించి వైద్యం చేశారు. ఇప్పటికీ ఇబ్బందిగానే ఉంది.

- గంపల సత్య, 9వ తరగతి, రాజమహేంద్రవరం

చాలా ఇబ్బంది పడ్డాను..

తీవ్ర అస్వస్థతకు గురయ్యాను. నాలుగైదు సార్లు వాంతులు అవడంతో నీరసించిపోయాను. ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యం చేసి పంపించారు. రెండు సిలైన్లు ఎక్కించారు. రెండురోజుల క్రితం చికెన్ తిన్నాం. మైసూర్ బొండాలు తిన్న తరువాతే ఇలా అయింది.

- భాగ్య సురేఖ, 10వ తరగతి, మునికూడలి

అర్ధరాత్రి ఆందోళన..

నాకు వాంతులు, వికారంతో చాలా ఇబ్బందికి గురయ్యాను. అర్ధరాత్రి వేళ వాంతులు అవడంతో భయాందోళన కలిగింది. తోటి స్నేహితులు కొందరు అనారోగ్యం పాలయ్యారని తెలిసి భయపడ్డాను.

- బి.సుమిత్ర, సీనియర్ ఇంటర్, విజయవాడ

అనుమతులు రాగానే ఇళ్ల నిర్మాణాలు

ముఖాముఖి

కడియం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం(పీఎంఏవై)లో భాగంగా కడియం మండలంలోని 11 గ్రామాల్లో ఇటీవల సర్వే నిర్వహించారు. అర్హత కలిగిన లబ్ధిదారులు సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. దాంతో గృహనిర్మాణ శాఖ అధికారుల ఆధ్వర్యంలో సర్వేలు జరిపి అర్హుల జాబితాలను సిద్ధం చేశారు. గతంలో నిర్వహించిన గ్రామ సభలతో అర్హులైన వారి పేర్లను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసి ప్రభుత్వానికి నివేదించారు. వాటికి ఆమోదం రాగానే ఇళ్ల నిర్మాణ పనులు ఊపందుకుంటాయని కడియం మండల హౌసింగ్ ఏఈ సత్యనారాయణ 'న్యూస్‌టుడే'తో వివరించారు.

సత్యనారాయణ, ఏఈ

ప్రతిపాదనల జాబితా సిద్ధం..

కడియం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో పీఎంఏవై 2.0లో భాగంగా జరిపిన సర్వేలో సుమారు 1,011 మందిని గుర్తించాం. వీరిలో 990 మంది మాత్రమే అర్హులుగా తేలారు. వీరి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచాం. ఆమోదం లభించాక జియో ట్యాగింగ్ పూర్తి చేయాల్సి ఉంది. ఏఈ సాంకేతికను అందిపుచ్చుకుని ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా ఇంటిస్థలాల వద్దకు వెళ్లి అనుసంధానం చేసి యాప్‌లో నమోదు చేస్తాం. దీంతో ఆ స్థలాల సమగ్ర వివరాలు నిక్షిప్తమై నిర్మాణాలు చేపట్టేందుకు మార్గం సుగమం అవుతుంది.

దశలవారీ బిల్లుల మంజూరు..

2025-2026లో చేపట్టిన పీఎంఏవై పథకంలో 1147 ఇళ్లు మంజూరు అయ్యాయి. 999 నిర్మాణాలు పూర్తికాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. వీటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నాం. దశల వారీ నిర్మాణానికి అనువుగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుంది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80లక్షలు పూర్తి రాయితీతో వస్తున్నాయి.

సొంత స్థలాల్లో నిర్మించుకునేలా..

బీఎల్‌సీ (బెనిఫిషరీ లెడ్ కన్‌స్ట్రక్షన్) పథకం ద్వారా ఇళ్ల నిర్మాణాలకు రూ.1.80లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నారు. అర్హులుగా గుర్తించిన జాబితాలోని 990 మందిలో కొందరు సొంత స్థలాలతో పాటు ప్రభుత్వ పట్టాలిచ్చిన లేఔట్‌లోని లబ్ధిదారులు ఉన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్ధిదారులు తమ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోవాలి.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం..

ఐహెచ్‌హెచ్ఎల్(వ్యక్తిగత మరుగుదొడ్ల) నిర్మాణంలో భాగంగా అర్హుల జాబితాను సిద్ధం చేశాం. ఇళ్ల నిర్మాణంతో పాటు రూ.12వేలు మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు చేస్తున్నాం. బహిరంగ మలమూత్ర విసర్జన పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. అర్హులకు ప్రాధాన్యం ఇచ్చి నిధులు మంజూరు చేస్తోంది.

నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కోరుకొండ, న్యూస్‌టుడే: అధికారులు హాస్టళ్లు, పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తుండాలని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. దోసకాయలపల్లిలోని జీఎస్‌హెచ్ విద్యా సంస్థలో అస్వస్థతకు గురైన విద్యార్థులను శనివారం ఆయన పరామర్శించారు. జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని యాజమాన్యానికి, సిబ్బందికి సూచించారు. ● ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.బాస్కర్, ప్రజా ఆరోగ్య వేదిక కన్వీనర్ ఎం.పూర్ణిమ రాజు డిమాండ్ చేశారు. హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. పూర్తిగా కోలుకునేవరకు సేవలు కొనసాగించాలన్నారు.

ముగిసిన నైపుణ్య శిక్షణ తరగతులు

రాజానగరం: జీజీయూ పరిధిలోని గైట్ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నాంది ఫౌండేషన్ - మహీంద్ర ప్రైడ్ క్లాస్‌రూమ్ కార్యక్రమం కింద 5 రోజులుగా నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ శనివారంతో ముగిసింది. జీజీయూ ప్రో వీసీ కేవీబీ రాజు మాట్లాడుతూ మారుతున్న ఉద్యోగ రంగాలకు అనుగుణంగా భావవ్యక్తీకరణ, బృంద నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ డా.ఎండి.ధనరాజు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలన్నారు. రిసోర్స్ పర్సన్ జీవనకుమార్ మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

నర్సరీలు పచ్చదనానికి ప్రతీకలు

కడియం, న్యూస్‌టుడే: కడియం నర్సరీలు పచ్చదనానికి ప్రతీకలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కొనియాడారు. ఆయన కడియపులంకలోని శ్రీసత్యదేవ నర్సరీని శనివారం సందర్శించారు. ఆయనకు నర్సరీ అధినేత పుల్లా ఆంజనేయులు(అబ్బులు), రాజేష్, వీరబాబు మొక్కను అందించి స్వాగతం పలికారు. వేల రకాల పండ్లు, వాణిజ్య సమాహార కేంద్రాలుగా నర్సరీలను తీర్చిదిద్దుతున్న రైతుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. రామాయణ ఐతిహ్యాన్ని ప్రతిబింబించే సీతా, రామ, లక్ష్మణ, హనుమ ఫలాల రకాల మొక్కలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న తరాలకు కడియం నర్సరీలు ఆదర్శం కావాలన్నారు.

రఘురామ కృష్ణరాజుకు మొక్క అందిస్తున్న రైతు

అభివృద్ధికి కృషి.. కడియం: జాతీయస్థాయిలో పేరుగాంచిన కడియం నర్సరీ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర గ్రీన్ ఎగ్రికల్చర్ కమిటీ ఛైర్మన్ కొణిజేటి నాగబాబు హామీ ఇచ్చారని నర్సరీ రైతు సంఘం అధ్యక్షుడు గెడ్డం శివ అన్నారు. రాష్ట్ర గ్రీన్ ఎగ్రికల్చర్ కమిటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబును శివ కలిశారు. కడియం నర్సరీల సందర్శనకు ఆహ్వానించామన్నారు.

ఒడిశాలో తెలుగు రైతులకు ఊరట : ఎంపీ

వి.ఎల్.పురం: ఒడిశాలో వరిసాగు చేస్తున్న తెలుగు రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అంగీకరించడంలో సుమారు 50 వేల మంది తెలుగు రైతులకు ఊరట లభించిందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అక్కడ తెలుగు రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోలు సమస్యలకు పరిష్కారం లభించడంపై శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అంగీకరించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయాలి

కోరుకొండ, న్యూస్‌టుడే: రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించుకొని లాభాలు సాధించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. కోరుకొండలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరుకొండ సబ్ డివిజన్ పరిధిలోని కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాలను సంబంధించి ఆత్మ- కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయాలని అధికారులకు సూచించారు. కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను, ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహారావు, మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ఏడీఆర్ సీహెచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి బొర్రపాటి వెంకటేశ్వరరావు, జయరామకృష్ణ, ఎస్.రమేష్, శ్యామ్‌సేన్ దయాళ్, ఆనంద్, మాటూరు శ్రీనివాస్, రామకృష్ణారావు, ఏడీఏ దేవరకొండ శ్రీనివాసరావు, డీపీఎం తాతారావు, మేడిశెట్టి శివరాం, ఆడపా శ్రీనివాస్ తదితర నాయకులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కిసాన్ మేళాలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి



కోలమూరులో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

అభివృద్ధిలో ఆదర్శంగా గ్రామీణ నియోజకవర్గం

కోలమూరు(కడియం), న్యూస్‌టుడే: అభివృద్ధిలో గ్రామీణ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని గ్రామీణ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. కోలమూరు, కొంతమూరు, రాయుడుపాలెం ప్రాంతాల్లో సుమారు రూ.3.52కోట్లతో సీసీ రహదారులు, డ్రెయిన్ల పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కోలమూరు పంచాయతీ ఆఫీసియల్ కాలనీలో రూ.1.52కోట్లతో సీసీ రహదారులు, డ్రెయిన్లు, రూ.2కోట్లతో ప్రకాశం ఎంప్లాయిస్ కాలనీ వద్ద సీసీ రోడ్డు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు స్థానిక కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. రానున్న పుష్కరాల నాటికి కొంతమూరు, కాతేరు రహదారిలో విస్తరణ పనులు చేపట్టి రెండు వరుసలుగా సెంట్రల్ లైటింగ్‌తో నిర్మాణం చేపడతామన్నారు. గ్రామాల్లో మౌలికవసతుల రూపకల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సత్వర అడుగులు వేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో 90శాతం పైబడి అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వ సొంతమని కొనియాడారు. అనంతరం స్థానికంగా ఇంటింటా తిరిగి రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి సంక్షేమం పేరిట కరపత్రాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. పిన్నమరెడ్డి ఈశ్వరుడు, వాసిరెడ్డి రాంబాబు, యామన నారాయణగౌడ్, కర్రి అప్పలస్వామి, ఉండవల్లి బంగార్రాజు, అడ్డాల శ్రీను, తాడేపల్లి నాగరాజు, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, పీఆర్ డీఈ రామకృష్ణ, ఏఈ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మభాష పరిరక్షణ అందరి బాధ్యత

నన్నయలో విజేతలతో వీసీ, ప్రిన్సిపల్

రాజానగరం, కొంతమూరు, సీతానగరం, హుకుంపేట, కోరుకొండ: అమ్మభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. మాతృభాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. రిజిస్ట్రార్ కేవీ స్వామి మాట్లాడుతూ లక్ష్యం వైపు వెళ్తున్న వారికి ఇబ్బందులు ఎదురవుతాయని, వాటిని ధైర్యంగా అధిగమించాలన్నారు. తెలుగుశాఖ అధ్యాపకుడు తలారి వాసు మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్స్ డి.కల్యాణి, డి.జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు. * జీజీయూలో తెలుగు అధ్యాపకుడు డా. పీవీబీ సంజీవరావు మాట్లాడారు. తెలుగు సాహిత్యం జ్ఞానానికి, చైతన్యానికి, సామాజిక మార్పునకు మార్గం చూపిందన్నారు. సభకు అధ్యక్షత వహించిన సైన్స్ కళాశాల డీన్ కె.వల్లీ మాధవి మాట్లాడుతూ తెలుగు భాష ప్రోత్సాహం కోసం జీజీయూ కులపతి చైతన్యరాజు ఏటా ప్రపంచ తెలుగు మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ● దివాన్‌చెరువులోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తెలుగు ఆచార్యులు డా.వేంకటేశ్వర యోగి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు కోరాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ● నామవరంలోని భారతీయ విద్యా భవన్స్(బీవీబీ) లో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు శరత్‌చంద్ర మాట్లాడారు. కానవరం ఎంపీపీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బి.పవన్‌కుమార్ మాట్లాడారు. ● సీతానగరం మండలం బొబ్బిల్లంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగాయి. తెలుగు ఉపాధ్యాయురాలు ఎం.పాపారత్నం, వ్యాయామోపాధ్యాయురాలు వి.సుబ్బలక్ష్మిలను సత్కరించారు. సీతానగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగాయి. రఘుదేవపురం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్యామలా దేవి నేతృత్వంలో నిర్వహించారు. ఎంఈవో స్వామినాయక్ విజేతలకు బహుమతులు అందజేశారు.

దివాన్‌చెరువు పాఠశాలలో పండిత సత్కారం

కోరుకొండ: ఉపాధ్యాయులకు సన్మానం

కడియంలో నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొమ్మూరు డైట్‌లో నివాళి అర్పిస్తున్న ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్, సిబ్బంది

ఆటలతో ఆరోగ్యం

కడియం, బొమ్మూరు, రాజానగరం: బొమ్మూరు డైట్‌లో తెలుగు భాష, జాతీయ క్రీడాదినోత్సవం శనివారం నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ క్రీడా రంగంలో ధ్యాన్‌చంద్ చేసిన కృషిని వివరించారు. తెలుగు అధ్యాపకులు ఆంజేయులు, సుగుణ, వ్యాయామ అధ్యాపకుడు రమేష్‌ను సత్కరించారు. ● తెలుగు భాషా పరిరక్షణకు బాల్యదశ నుంచే విస్తృత కృషిని కనబరచాలని ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, క్రీడాదినోత్సవాలు నిర్వహించారు. దాత హనుమంతరావు అందించిన నగదు పురస్కారాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంఈవోలు నాగేశ్వరరావు, మణికుమార్, పీఈటీ డేవిడ్ పాల్గొన్నారు. ● దివాన్‌చెరువులోని వీజేఎస్ ఫార్మసీ కళాశాలలో కార్యదర్శి, కరస్పాండెంట్ ఎన్వీవీ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ డి.నరేంద్ర మాట్లాడారు.

కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు
రాజమండ్రి, దానవాయిపేట, 46-10-43, 1వ క్రాస్ రోడ్, Opp. చిన్న గాంధీ బొమ్మ స్ట్రీట్, ప్రసాద్ దంత వైద్యశాల బిల్డింగ్‌లో 1వ అంతస్తు కమర్షియల్ స్పేస్
1450 Sft. Ready to Occupy
with nice interior
(Any commercial establishments)
కాల్ : 94403 28334
93913 12225

WANTED
Teaching Staff for Kondaguntur Campus
✦High School Social & N.S
✦ Pre Primary Teachers
St. DonBosco's Group of Schools
94408 97144
95026 90900

పుష్కర కాలువలో పడి ఒకరి మృతి

గల్లా కాశీవిశ్వనాధం (పాత చిత్రం)

గోకవరం, న్యూస్‌టుడే: గాదెలపాలెం సమీపంలోని పుష్కరకాలువలో పడి అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందారు. వివరాలిలా.. గాదెలపాలెం గ్రామానికి చెందిన గల్లా కాశీవిశ్వనాధం (48) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. శుక్రవారం పొలం పనుల నిమిత్తం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు పలు చోట్ల వెతికారు. శనివారం సాయంత్రం గ్రామశివారున ఉన్న పుష్కర కాలువలో శవమై కనిపించారు. విషయం తెలుసుకున్న ఎస్సై పవన్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనకు గల కారణాలు తెలియరాలేదు. విశ్వనాధం మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పాఠశాల బస్సును ఢీకొన్న ఆటో

• ముగ్గురికి గాయాలు

ధవళేశ్వరం, కంబాలచెరువు, న్యూస్‌టుడే: ఓ ఆటో పాఠశాల బస్సును ఢీకొట్టిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బొమ్మూరు పోలీసులు, స్థానికుల వివరాల మేరకు శ్రీకృష్ణపట్నానికి చెందిన ఇద్దరు మహిళలు ఆటోలో శనివారం సాయంత్రం రాజమహేంద్రవరం వస్తున్నారు. డీటీసీ కూడలి సమీపంలోకి వచ్చే సరికి ఎదురుగా ఉండే వాహనం సడన్ బ్రేకు వేయడంతో ఆటోను పక్కకు తిప్పగా ఎదురుగా వస్తున్న పాఠశాల బస్సును ఢీకొంది. బస్సులో విద్యార్థులు ఎవరూ లేరు. ఈ ఘటనలో భద్రమ్మ, సీత అనే మహిళలతో పాటు ఆటో డ్రైవర్ రాజన్న గాయపడ్డారు. వీరిని స్థానికులు రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు తరలించారు. సీత తలకు తీవ్ర గాయాలతో పాటు ఎముక విరిగింది. భద్రమ్మకు ప్రాథమిక చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రక్తపు గాయాలైన రాజన్న చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారని జీజీహెచ్ వైద్యులు తెలిపారు.

నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు

ప్రచార కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి, వైద్యాధికారులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: మానవ అవయవాల్లో కళ్లు ఎంతో కీలకమైనవని, మరణానంతరం నేత్రదానం ద్వారా చూపులేనివారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు సంబంధించి ప్రచార బ్యానర్లు, కరపత్రాలను శనివారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేత్రదానం, నేత్ర సంరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు ఏటా ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరణానంతరం నేత్రాలను దానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. వైద్యఆరోగ్య అధికారి కోమలి, ప్రోగ్రాం మేనేజర్ ఎం.తనుజా ఫణికుమారి, అంధత్వ నియంత్రణ సంస్థ జిల్లా ప్రోగాం మానిటరింగ్ అధికారి(డీపీఎంవో) శ్రీవల్లి, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా ప్రతిభా పురస్కారం

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలం బొబ్బిల్లంకకు చెందిన యువ కవి నక్కిన ధర్మేష్ పురస్కారం అందుకున్నారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలోని ప్రకాశం విద్యా సంస్థల వేదికగా శనివారం అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 172వ తెలుగు భాషా దినోత్సవ సంబరాలు జరిగాయి. సంస్థ కరస్పాండెంట్ ఇ.కుసుమ కుమారి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ధర్మేష్‌కు తెలుగు భాషా సేవా ప్రతిభా పురస్కారం అందజేసి సత్కరించారు.

మహిళపై సామూహిక అత్యాచారం

విజయవాడ(పాయకాపురం), న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఇంటికి వచ్చిన మహిళపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడిన ఘటన విజయవాడ వాంబే కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరం సమీపంలోని ఓ ప్రాంతానికి చెందిన మహిళ(35)కు భర్త, ఒక కుమారుడు ఉన్నారు. నాలుగేళ్లుగా ఆమె విజయవాడ వాంబే కాలనీలోని సీబ్లాక్ సమీపంలో ఓ గది అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం హిజ్రాలతో భిక్షాటన చేస్తూ నివసిస్తున్నారు. శనివారం రాత్రి తన స్నేహితురాలైన ఓ హిజ్రా జన్మదిన వేడుకల నిమిత్తం వాంబే కాలనీలోని సీబ్లాక్‌కు వెళ్లారు. అక్కడ అందరూ కలిసి మద్యం తాగారు. అనంతరం బాధితురాలు మద్యం మత్తులో హిజ్రా ఇంటి వద్ద పడిపోవడంతో బాధితురాలి మిత్రుడైన సాయి అనే వ్యక్తి ఆమెను.. ఆమె ఇంటికి తీసుకెళ్లారు.. రాత్రి ఒంటి గంట సమయంలో లింగాలపల్లి సాయికుమార్, షేక్.రహ్మతుల్లాలు వచ్చి తలుపు కొట్టారు. అనంతరం ఆమెపై ఒకరి తరువాత మరొకరు అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆమెను విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా నున్న సీఐ అహ్మద్ అలీ విలేకర్లతో మాట్లాడుతూ నిందితులు ఇద్దర్నీ గాలించే పనిలో ఉన్నామన్నారు. దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బలవంతపు మత మార్పిడులను అడ్డుకోవాలి

సీఐకు వినతిపత్రాన్ని అందిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

కడియం, న్యూస్‌టుడే: ఏఈ నూకరాజు కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసిన షేక్‌సాధిక్‌ఖాన్‌ను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు ధ్వజమెత్తారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కడియం దేవిసెంటర్ వద్ద ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఆ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ లవ్ జిహాద్ పేరిట జరుగుతున్న బలవంతపు మత మార్పిడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బలవంతపు మత మార్పిడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉండాలన్నారు. కడియం తహసీల్దార్ ముంగర శ్రీనివాస్, సీఐ వేంకటేశ్వరరావులకు వినతిపత్రాలను సమర్పించారు. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఆకుల శ్రీధర్, దాసరి ముత్యం, చల్లా మురళీకృష్ణ, దొడ్డా బుజ్జి, శెట్టి సత్యనారాయణ, మర్రి చంద్రారావు, లావేటి రమేశ్, చిలుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు ఉండాలి

గోకవరం, న్యూస్‌టుడే: 1994 పంచాయతీరాజ్ చట్టానికి లోబడి స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. కొన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం రిజర్వేషన్ల అమలులో పలుచోట్ల ఎస్సీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇదే విషయమై ఇప్పటికే ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో గోకవరం పంచాయతీ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలన్నారు. 20 శాతం జనాభా ఉన్న దళిత సామాజిక వర్గానికి ఇప్పటికైనా న్యాయం చేయాలని లేని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. దళిత నాయకులు గుల్లా ఏడుకొండలు, అంబటి అబ్రహం, బిజ్జిరాజు, నాగారపు నాగరాజు, మచ్చా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
◆ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులను పర్యవేక్షించుటకు Incharges కావలెను.
◆ 10వ తరగతి సోషల్ బోధించుటకు టీచర్ కావలెను.
రాజా పబ్లిక్ స్కూల్
గోకవరం, సెల్: 94940 02494

CHANGE OF NAME
I, CHAPARLA SATEESH KUMAR, S/o. PADDAYYA, residing at D.No.3-148, Main Road, Near Society, Muggaulla, Sithanagaram Mandalam, E.G.Dist., A.P.-533287. I have changed my name for astrological reasons from CHAPARLA SATYANARAYANA (Old Name) to CHAPARLA SATEESH KUMAR (New Name). Hence forth I am being called CHAPARLA SATEESH KUMAR, S/o. PADDAYYA for all purpose.

CAREER OPPORTUNITY
SENIOR ACCOUNTANT
GOVION TECHNOLOGIES PRIVATE LIMITED
Engineering & Advanced Manufacturing Company – Rajanagaram.
Invites applications from experienced and capable candidates for the position of:
SENIOR ACCOUNTANT
Experience: "Preference will be given to candidates with experience in manufacturing accounts, inventory management, costing, GST/TDS and Tally Accounting."
Salary: Commensurate with experience and capabilities.
Interested candidates may send their detailed CV/Resume to:
Email: govion.md@gmail.com

(c) eenadu

మండపేట
• మండపేట • అనపర్తి

నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు

వి.ఎల్.పురం: మానవ అవయవాల్లో కళ్లు ఎంతో కీలకమైనవని, మరణానంతరం నేత్రదానం ద్వారా చూపులేనివారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన ప్రచార బ్యానర్లు, కరపత్రాలను శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేత్ర సంరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు ఏటా ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 8 వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరణానంతరం నేత్రాలను దానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. వైద్యఆరోగ్య అధికారి కోమలి, ప్రోగ్రాం మేనేజర్ ఎం.తనూజ పణికుమారి, అంధత్వ నియంత్రణ సంస్థ జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి(డీపీఎంఓ) శ్రీవల్లి, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

...న పోలమ్మతల్లి ఆవిర్భావ దినోత్సవం

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం గ్రామదేవత పోలమ్మతల్లి ఆవిర్భావ దినోత్సవాన్ని సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహిస్తామని ఎంపీపీ, ఆలయ కమిటీ అధ్యక్షుడు నౌడు వెంకటరమణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామశివారులోని పోలమ్మతల్లి, ముత్యాలమ్మ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామన్నారు. పోలమ్మతల్లిని లక్ష గాజులతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు.

బలవంతపు మత మార్పిడులను అడ్డుకోవాలి

కడియం, న్యూస్‌టుడే: ఏక నూకరాజు కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసిన షేక్‌సాదిక్‌ఖానీను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కడియం దేవీసెంటర్ వద్ద ఫ్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. బలవంతపు మత మార్పిడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బలవంతపు మత మార్పిడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉండాలన్నారు. కడియం తహసీల్దార్ ముంగర శ్రీనివాస్, సీఐ వేంకటేశ్వరరావులకు వినతిపత్రాలను సమర్పించారు. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఆకుల శ్రీధర్, దాసరి ముత్యం, చల్లా మురళీకృష్ణ, దొడ్డా బుజ్జి, శెట్టి సత్యనారాయణ, మర్రి చంద్రారావు, లావేటి రమేశ్, చిలుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నైపుణ్య శిక్షణ తరగతులు

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూ పరిధిలోని గైట్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నాంది ఫౌండేషన్ - మహీంద్ర ప్రైడ్ క్లాస్‌రూమ్ కార్యక్రమం కింద 5 రోజులుగా నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ శనివారంతో ముగిసింది. జీజీయూ ప్రొ వీసీ కేవీబీ రాజు మాట్లాడుతూ మారుతున్న ఉద్యోగ రంగాలకు అనుగుణంగా భావవ్యక్తీకరణ, బృంద నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ డా.ఎండి.ధనరాజు మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలన్నారు. రిసోర్స్ పర్సన్ జీవన కుమార్ మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు.

ప్రగతి పథంలో మండపేట

మండపేట, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధిని మండపేట నియోజకవర్గంలో రూ.కోట్లు వెచ్చించి చేపట్టామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. రెండేళ్ల కూటమి పాలన విజయోత్సవంలో భాగంగా శనివారం రూ.4.77 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 23 వార్డుల్లో ద్విచక్ర వాహనంపై ఎమ్మెల్యే పర్యటించి స్థానికులకు కరపత్రాలు అందించారు. అంతకు ముందు ప్రభుత్వాసుపత్రి సమీపంలో పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా రూ.5 లక్షలతో డివైడర్ మధ్యలో ఏర్పాటుచేసిన ఫైబర్ సింహం బొమ్మతో పాటు మార్కెట్ వద్ద రూ.12.5 లక్షలతో నిర్మించిన గులాబీ మరుగుదొడ్లను ప్రారంభించారు. డంపింగ్‌యార్డులో రూ.3.05 కోట్లతో నిర్మించే తడి, పొడి చెత్తను వేరుచేసే కేంద్రానికి శంకుస్థాపన చేశారు. విజయలక్ష్మినగర్‌లో రూ.97.39 కోట్లతో నిర్మించే సీసీ రహదారులు, కృష్ణకల్యాణి నగర్‌లో రూ.27 లక్షలతో నిర్మించే సీసీ రహదారి పనులు, రూ.21 లక్షలతో బాక్స్ క్రికెట్ కోర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. మీసేవా కేంద్రం వద్ద రూ.5 లక్షలతో నిర్మించే కవర్ స్లాబ్ పనులు, రజక చెరువు వద్ద రూ.4.90 లక్షలతో నిర్మించే ఇంటర్ లాకింగ్ టైల్స్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉంగరాల రాంబాబు, కాశిన కాశీవిశ్వనాథం, మల్లిపూడి గణేశ్వరరావు, వాకచర్ల గుప్తా, కోన సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, డీఈఈ కె.శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సింహం బొమ్మ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తదితరులు

ఎవరో రావాలి.. బస్టాండ్ నిర్మించాలి

పెరిగిన జనాభాకు అనుగుణంగా లేని బస్సులు

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలో జనాభా శరవేగంగా పెరిగినా అందుకు తగిన విధంగా రవాణా సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. నియోజకవర్గం కేంద్రమైన మండపేటలో 65 వేల మంది జనాభా ఉన్నా బస్టాండ్ లేదు. మెయిన్‌రోడ్డులో ప్రస్తుతం సూర్య గ్రాండ్ సమీపంలోని బస్ షెల్టరే దిక్కుగా మారింది. సుమారు ఆరు దశాబ్దాల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా లయన్స్ క్లబ్ నిర్మించిన షెల్టర్ ఇప్పటికీ బస్టాండ్‌లా కొనసాగుతోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జనాభా 10 రెట్లు పెరిగి ప్రయాణికుల సంఖ్య వేలల్లోకి చేరినా పరిస్థితిలో మార్పురాలేదు. సాంకేతికంగా మండపేటకు ఏడిదరోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని 1999 ఏప్రిల్ 4వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2005 ఆగస్టు 22వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. అయితే ఏడిదరోడ్డులో బస్సులు మలుపు తిరగడం కుదరదన్న సాకుతో సర్వీసులు నిలిపివేశారు. అప్పటి నుంచి పేరుకే అది బస్టాండ్‌గా మిగిలింది. అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. మండపేటలో మరో బస్టాండ్ నిర్మించాలనే యోచన అధికారులకు, పాలకులకు రాలేదు. సంవత్సరాలు గడిచిపోతున్నా ప్రత్యామ్నాయ బస్టాండ్ ఉండాలనే ఆలోచన ఎవరికీ రావడం లేదు. ప్రస్తుతం ఉన్న బస్‌షెల్టర్‌కు పైన రేకులతో షెడ్డు నిర్మించినా రావులపాలెం నుంచి కాకినాడ వైపు వెళ్లే బస్సులు, రామచంద్రపురం నుంచి రాజమహేంద్రవరం వెళ్లే పల్లెవెలుగు బస్సులు మాత్రమే స్టాండ్‌లోకి వస్తాయి. ఇటు రావులపాలెం వెళ్లాలంటే రోడ్డుకు అవతల వైపున నిలబడాల్సిందే. కాకినాడ వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులు కూడా లోనికి రాకుండా బయటి నుంచే ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లిపోతాయి. వృద్ధులు, మహిళలు, పసిపిల్లలతో కూర్చునే అవకాశం లేక ఎండావానల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బస్సు ఎక్కుతున్న రావులపాలెం వైపు వెళ్లే ప్రయాణికులు

ఎక్స్‌ప్రెస్ బస్సులు ఏవీ..?

అనపర్తి గ్రామీణం: కాకినాడ-రాజమహేంద్రవరం రహదారిలోని అనపర్తికి వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పల్లెవెలుగు బస్సులు మినహా ఆల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులు అందుబాటులో లేవు. కెనాల్‌రోడ్డు కావడంతో కాకినాడ నుంచి రాజమహేంద్రవరం వెళ్లే బస్సులు మాత్రమే ఉన్నాయి. ప్రత్యేకించి అనపర్తికి బస్సులు లేకపోవడంతో ఇక్కడి నుంచి కాకినాడ, సామర్లకోట, రామచంద్రపురం, రాజమహేంద్రవరం వెళ్లే ప్రయాణికులకు పడిగాపులు తప్పడం లేదు. మరోవైపు బస్సులు సమయపాలన పాటించడం లేదు. ఒకేసారి రెండు, మూడు బస్సులు వచ్చి వెళ్తున్నాయి. ఇవి వెళ్లిన తర్వాత మళ్లీ గంట వరకు బస్సు కనిపించదు. అప్పటివరకు రోడ్డుపైనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. కాకినాడ-రాజమహేంద్రవరం కెనాల్ రహదారిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలని, సమయపాలన పాటించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కౌన్సిల్‌లో నిర్ణయం తీసుకోవాలి..

మున్సిపల్ కౌన్సిల్‌లో ఆమోదించి సానుకూల నిర్ణయం తీసుకుంటే ప్రస్తుతం ఉన్న షెల్టర్ పక్కనే మున్సిపల్ స్థలంలోని చెరువు గట్లను కొంతవరకు తొలగించి బస్టాండ్ నిర్మించవచ్చు. తుప్పలు పెరిగి నిరుపయోగంగా మారిన ఆ స్థలంలో కొంత బస్టాండ్‌కు కేటాయించే అవకాశం ఉంటుంది. దీనివల్ల భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా ఆధునిక వసతులతో బస్టాండ్‌ను నిర్మించుకోవచ్చు. ప్రయాణికులు ఇబ్బందుల్లేకుండా గమ్యస్థానాలకు చేరుకోచ్చు.

- టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

ఒడిశాలో తెలుగు రైతులకు ఊరట : ఎంపీ

వి.ఎల్.పురం: ఒడిశాలో వరిసాగు చేస్తున్న తెలుగు రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అంగీకరించడంలో సుమారు 50 వేల మంది తెలుగు రైతులకు ఊరట లభించిందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అక్కడ తెలుగు రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోలు సమస్యలకు పరిష్కారం లభించడంపై శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అంగీకరించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు	మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850 అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418 రాయవరం: 80085 74185

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం ఏడిద గ్రామం కూరగాయల సెంటర్‌లో రహదారి పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో దుర్వాసన వ్యాపించి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- పి.సూరిబాబు, ఏడిద

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్‌కు తెలియజేయగా స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు.

- న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని రామవరంలో శనివారం నిర్వహించారు. నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

మండపేట: డాక్టర్ పాలడుగు సత్యవతి చంద్రమౌళి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం ముంగర వెంకటరాజు గిడుగు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుతల్లి వేషధారణలో బాలికల నృత్యం ఆకట్టుకుంది. క్రీడల్లో రాణించిన విద్యార్థినులను సత్కరించారు.

రాయవరం: కూర్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాల, భాష్యం, విజ్ఞాన్, శ్రీచైతన్య, సాయితేజ, శ్రీవివేకానంద పాఠశాలల్లో విద్యార్థులు గిడుగు వేషధారణలతో అలరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

మండపేట గ్రామీణం: వెలగతోడు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సొంటేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు నాటికలు, పాటలు, నృత్యాలు ప్రదర్శించారు.

అనపర్తిలోని పాఠశాలలో అలరించిన విద్యార్థులు

బిక్కవోలు: తెలుగు జాతీయాలు, సామెతలను విద్యార్థులు నేర్చుకోవాలని జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమాదేవి అన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

గిడుగుకు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి, మనోజ్‌రెడ్డి

మండపేట గ్రామీణం: ద్వారపూడి చేకూరి కాశీవిశ్వనాథరాజు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు తులా కృష్ణరాం రూ.20 వేల విలువైన పరికరాలను అందించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రూ.15 వేల విలువైన బహుమతులు పంపిణీ చేశారు.

రంగంపేట: శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీపాద సీతామహాలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు శైల, వీరబాబును సత్కరించారు.

ఏడువారాల వెంకన్నకు పూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం జి.మామిడాడ శివారు సూర్యనారాయణపురంలోని ఏడువారాల వెంకన్నస్వామికి శనివారం ప్రత్యేకపూజలు చేశారు. అర్చకులు ఆరవెల్లి రఘురామాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆలయం చుట్టూ భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఆలయ ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభసత్యనారాయణరెడ్డి, గంగిరెడ్డి, అప్పారెడ్డి, మురమళ్ల వెంకటరమణ తదితరులు ఏర్పాట్లు పరిశీలించారు.

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

ప్రతి ఒక్కరికి న్యాయం అందాలి

మండపేట, న్యూస్‌టుడే: న్యాయ సహాయ కేంద్రాల ద్వారా ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరూ న్యాయం పొందవచ్చని ఆలమూరు సివిల్ జడ్జి ఐ.ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. వారి నుంచి ఎలాంటి రుసుము తీసుకోకుండా న్యాయవాదిని నియమించి ఉచితంగా న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. శనివారం స్థానిక గాంధీనగర్ చిన్నమసీదు సమీపంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులను పరిష్కరించేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనివల్ల సమయం, ధనం ఆదా అవుతాయని చెప్పారు. రాజీకి అంగీకరించే ఇరువర్గాల వారి వాదనలు విని సుశిక్షితులైన న్యాయ మూర్తులు అంగీకార యోగ్యమయ్యే విధంగా తీర్పునిస్తారని పేర్కొన్నారు. అదే రోజు అవార్డు పాస్ కోర్టు సర్టిఫికెట్ జారీచేస్తారని, ఇది పూర్తిగా న్యాయబద్ధమైందని వెల్లడించారు. కార్యక్రమంలో న్యాయవాదులు తాడ్లపాటి విజయకుమార్, సుసర్ల సూర్యనారాయణశాస్త్రి, దూలి జయరాజు, భీమన మహేశ్వరరావు, బెల్లపుకొండ దొరబాబు, ఆదిమూలం అబ్బులునాయుడు తదితరులు వివిధ చట్టాల గురించి వివరించారు.

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి ప్రవీణ్‌కుమార్

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

రాయవరం, న్యూస్‌టుడే: బంగారు భవిష్యత్తే లక్ష్యంగా విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలని మండపేట గ్రామీణ సీఐ పీతల దొరరాజు అన్నారు. శనివారం రాయవరంలోని శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వి.శాంతి సునీత అధ్యక్షతన 'మాదకద్రవ్యాలతో దుష్ప్రభావం, సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలిసీతెలియని వయస్సులో చెడు స్నేహాలు, మాదకద్రవ్యాలు, సామాజిక మాధ్యమాల మోజులో పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ, మాదకద్రవ్యాల వినియోగంతో అనర్థాలు, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా మెలగాలన్న అంశాలపై రాయవరం ఎస్సై డి.సురేష్‌బాబు అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింక్‌లు, ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, ఆన్‌లైన్ పరిచయాలతో నష్టమే జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నంబర్ 112కి కాల్ చేయాలని సూచించారు. సమావేశంలో ఏఎస్సై వెంకటరెడ్డి, ఉపాధ్యాయుడు వి.సాయన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ దొరరాజు

బోధనపై అవగాహన

బిక్కవోలు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు బోధించే వివిధ అంశాలకు సంబంధించిన సామగ్రిపై శనివారం అవగాహన కల్పించారు. ఎర్లీ చైల్డ్ కేర్, ఎడ్యుకేషన్ డే పేరిట నిర్వహించిన కార్యక్రమంలో తల్లిదండ్రులను అంగన్‌వాడీ కేంద్రాలకు ఆహ్వానించి పిల్లలకు విద్యాబుద్ధులు ఎలా నేర్పిస్తారో వివరించారు. కాన్వెంట్ల మోజుతో మూడేళ్ల చిన్నారుల్ని అక్కడికి పంపడం కన్నా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపితే ఒత్తిడి లేకుండా ఆటపాటలతో చదువు చెబుతామని వివరించారు. కేంద్రాలకు సౌకర్యాలు కల్పిస్తున్నారని, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని చెప్పారు. బలభద్రపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చిన్నం వీర్రాఘవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు దత్తుడు సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాపవరం, రంగాపురం, ఇల్లపల్లి, కొమరిపాలెం గ్రామాల్లోని కేంద్రాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సమకూర్చిన సామగ్రితో ఉపాధ్యాయులు

డీఈవో వాసుదేవరావు నుంచి పురస్కారం అందుకుంటున్న హెచ్‌ఎం శ్రీనివాస్

స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ పురస్కారం స్వీకరణ

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురంలోని శ్రీసర్వారాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2025-26 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. క్రీడల్లో ప్రతిభ చూపి జిల్లాస్థాయిలో తృతీయస్థానంలో నిలిచి ఈ పురస్కారానికి పాఠశాల ఎంపికైంది. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో డీఈవో కె.వాసుదేవరావు నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంగా శ్రీనివాస్ పురస్కారం అందుకున్నారు. వ్యాయామోపాధ్యాయులు సుమంత్, రవికుమార్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సన్నద్ధం

మండపేట, న్యూస్‌టుడే: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మున్సిపల్ ఆర్డీ, మండపేట ప్రత్యేక అధికారి సీహెచ్.నాగనరసింహారావు అధికారులు, సిబ్బందికి సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక, ఎన్నికల సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. పట్టణంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 3వ తేదీ నాటికి తుది జాబితా ప్రచురణకు సిద్ధం కావాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, స్వర్ణ వార్డుల అడ్మిన్లు, ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి నాగ నరసింహారావు

వైద్య శాఖ ఒప్పంద ఉద్యోగుల నిరసన

అనపర్తి గ్రామీణం: అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు శనివారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారం రోజులుగా రాష్ట్ర కమిటీ పిలుపుతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. తక్షణమే న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఏరియా ఆసుపత్రి ఎదుట మానవహారంగా నిల్చుని నిరసన తెలుపుతునన్న వైద్య సిబ్బంది

రామచంద్రపురం: ఏరియా ఆసుపత్రిలో శనివారం భోజన విరామ సమయంలో ఉద్యోగులు మానవహారంగా నిల్చుని నినాదాలు చేశారు. ఒప్పంద సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

బాల్య వివాహానికి అడ్డుకట్ట

రంగంపేట: రంగంపేట మండలం ఈలకొలనులో 17 ఏళ్ల బాలికకు వివాహం చేస్తున్నట్లు అందిన సమాచారంతో వివిధ శాఖల అధికారులు శనివారం స్పందించి అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన యువకుడితో బాలికకు వివాహం చేస్తున్నట్లు తెలిసి ఇరువర్గాల తల్లిదండ్రులతో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కె.కృష్ణవేణి, సూపర్‌వైజరు నందీశ్వరి, పంచాయతీ, రెవెన్యూ, ఆశ ఉద్యోగులు చర్చించారు. మరో ఏడాది పాటు వివాహం చేసేదిలేదని బాలిక తల్లిదండ్రుల నుంచి అంగీకార పత్రం తీసుకుని వివాహాన్ని నిలిపివేసినట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కృష్ణవేణి తెలిపారు.

ఈలకొలనులో వివరాలు ఆరా తీస్తున్న అధికారులు

రుద్రభూమి ఆధునికీకరణకు అడుగులు

రూ.14 లక్షలతో నేడు పనులు ప్రారంభం

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురంలోని శ్మశానవాటిక అభివృద్ధికి ఎట్టకేలకు అడుగులు పడుతున్నాయి. వసతులు కరవై.. పూర్తిగా శిథిలమైన పరిస్థితిలో ఉన్న రుద్రభూమిని రూ.14 లక్షల నిధులతో అభివృద్ధి చేయనున్నారు. పనులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభిస్తారు. బలభద్రపురం గ్రామంలోని ఆఖరి మజిలీ పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. శ్మశానంలో అడుగు పెట్టడానికే అవస్థలు పడాల్సివస్తోందని స్థానికులు చెబుతున్నారు. పొదలు, తుప్పలు దాటుకుంటూ లోనికి వెళ్లాలి. మృతదేహాలను పూడ్చిపెట్టడానికి, దహనం చేయడానికి సైతం కనీస వసతులు కరవయ్యాయి. ఇక వర్షం వస్తే పరిస్థితి దారుణంగా మారుతోంది. తలదాచుకోవడానికి కూడా దారి లేదు. ఆ సమయంలో సమీపంలోని ప్రయాణికుల విశ్రాంతి భవనంలోకి పరుగులు తీయాల్సిందే. ఇక భారీ వర్షం కురిస్తే ఆవరణంతా బురదతో నిండిపోయి దహన క్రియలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి గత ఏడాది గ్రామపెద్దలు, సమావేశమై చర్చించారు. రూ.కోటి నిధులతో అభివృద్ధి చేయాలని నిర్ణయించినా కార్యరూపం దాల్చలేదు.

అధ్వానంగా మారిన బలభద్రపురం శ్మశానవాటిక

ఎమ్మెల్యే జోక్యంతో..

సమస్య పరిష్కారానికి గ్రామంలోని కూటమి నాయకులు ఎన్‌వీ సుబ్బారెడ్డి, దత్తుడు సుబ్బారెడ్డి తదితరులు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని ఇటీవల కలిశారు. పంచాయతీ నుంచి రూ.10 లక్షలు, మండల పరిషత్ నుంచి మరో రూ.4 లక్షలు కేటాయించి అభివృద్ధి పనులు ప్రారంభించాలని సూచించారు. కూటమి నేత సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. మరిన్ని నిధుల కోసం ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని, గ్రామంలో కూడా విరాళాలు సేకరిస్తామని వివరించారు.

కాజులూరులో ర్యాలీలో ఉపాధ్యాయులు

టెట్ నిబంధన రద్దు చేయండి..

కాజులూరు, న్యూస్‌టుడే: టెట్ రద్దు చేయాలని కోరుతూ కాజులూరు మండలానికి చెందిన సర్వీస్ ఉపాధ్యాయులు శనివారం ఆందోళన చేపట్టారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వి.భానుప్రకాశ్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించి గొల్లపాలెం నుంచి కాకినాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 25 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నవారు సైతం టెట్ రాయాలని చెప్పడం అర్థ రహితమన్నారు. ఉపాధ్యాయులకు ఈ నిబంధన రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జయప్రకాశ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు సాపే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట ఉపకేంద్రంలో మరమ్మతులు

రంగంపేట, న్యూస్‌టుడే: ఏడీబీ రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన ప్రాంతాల్లో విద్యుత్తు తీగల మార్పులు, ఉప కేంద్రంలో మరమ్మతుల నిమిత్తం శనివారం రంగంపేట ఉప కేంద్రం పరిధిలోని పలు గ్రామాలకు సరఫరా నిలిపివేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రాజమహేంద్రవరం రూరల్ ఈఈ నటరాజన్ ఆదేశాలతో పనులు చేపట్టారు. సరఫరాలో అంతరాయం కలుగుతుందని ముందస్తుగా సమాచారం అందించడంతో ఆయా గ్రామాల వారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నారు.


మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

31న విద్యార్థులకు రాత పరీక్ష

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే దేశ సంస్కృతి, చరిత్ర, భౌగోళిక అంశాలపై అవగాహన కల్పించేందుకు భారత్ వికాస్ పరిషత్ ఏటా నిర్వహించే 'భారత్ కో జానో' పరీక్ష ఈనెల 31న నిర్వహించనున్నట్లు పరిషత్ విశాఖ ప్రాంత అధ్యక్షుడు జీబీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం ఆయన కొవ్వూరులో మాట్లాడుతూ.. 6 నుంచి 8 తరగతులు చదివే వారు జూనియర్స్, 9 నుంచి 12 తరగతుల విద్యార్థులు సీనియర్స్ విభాగాలుగా ఈ పరీక్ష ఉంటుందన్నారు.

నేడు దేవరపల్లిలో మెగా రక్తదాన శిబిరం

దేవరపల్లి, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పార్టీ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు తెలిపారు. ఆదివారం దేవరపల్లిలోని బీహెచ్‌ఎస్ ఆర్-వీఎల్ఎమ్ డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథులుగా అఖిల భారత చిరంజీవి యువత, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రవణం స్వామినాయుడు, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, కరాటం రాంబాబు, ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకటరాజు, బొలిశెట్టి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, పత్సమట్ల ధర్మరాజు తదితరులు హాజరవుతారన్నారు. నియోజకవర్గంలోని జనసైనికులు తరలిరావాలన్నారు.

బీసీలు అన్ని రంగాల్లో బలోపేతం కావాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: బీసీలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో బలోపేతం కావాలని నియోజకవర్గ జ్యోతిరావు పులె బీసీ సమాఖ్య సంఘం ప్రధాన కార్యదర్శి బొర్రా వీరవెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం అయ్యవరంలో సంఘ సమావేశం మాజీ సర్పంచి చుక్కా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఇటీవల గ్రామానికి చెందిన అల్లే నాగరాజు అనారోగ్యంతో మృతిచెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల నగదును అందజేశారు. బీసీ కుటుంబాలకు జ్యోతిరావు పులె సమాఖ్య అండగా ఉంటుందన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్, సంఘం గౌరవాధ్యక్షుడు వేముల నాగరాజు, సత్యనారాయణ, రూపేశ్‌కుమార్, బ్రహ్మరాజు తదితరులు పాల్గొన్నారు



స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

గోపాలపురం, న్యూస్‌టుడే: వచ్చే స్థానిక ఎన్నికల్లో అందరూ కలిసి ముందుకు సాగి మేజర్ పంచాయతీ అయిన గోపాలపురంలో తెదేపా అభ్యర్థి విజయానికి కృషి చేయాలని తెదేపా దళిత ఐక్య వేదిక సభ్యులు తీర్మానం చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం పంచాయతీ పరిధిలోని పెద్దగూడెం, ఉప్పరగూడెం, గోపాలపురంలోని దళిత నాయకులు సమావేశం అయ్యారు. వచ్చే నెల 5న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాదయాత్ర విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

నల్లజర్ల, న్యూస్‌టుడే: అనంతపల్లి విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో ఆర్డీఎస్ఎస్ పనులు కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు అనంతపల్లి, కృష్ణమ్మగూడెం గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ నారాయణ అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

బీఎస్పీ సమన్వయకర్తగా మునీంద్ర

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు నియోజకవర్గ బీఎస్పీ సమన్వయకర్తగా పని చేస్తున్న బయ్యే మునీంద్రను రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్‌కుమార్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మునీంద్ర మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుంచి బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గుమ్మాపు చిత్రసేన్, జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కృష్ణబాబు గారి విగ్రహావిష్కరణ

5 దశాబ్ధాల ప్రజా జీవితంలో నీతి, నిజాయితీలతో
రాష్ట్ర రాజకీయాలలో ప్రత్యేక గుర్తింపు పొంది,
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో తిరుగులేని నాయకునిగా,
కొవ్వూరు నియోజకవర్గ ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచిన
మా ప్రియతమ నాయకులు,
కొవ్వూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు

శ్రీ పెండ్యాల వెంకట కృష్ణారావు గారి
(కృష్ణబాబు)

విగ్రహావిష్కరణ సందర్భంగా
వారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ... నివాళులర్పిస్తున్నాము.

కీ॥శే॥ శ్రీ పెండ్యాల వెంకట కృష్ణారావు గారు
మాజీ శాసనసభ్యులు, కొవ్వూరు (కృష్ణబాబు)

కొవ్వూరులో విగ్రహావిష్కర్త: **శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు** గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి
దొమ్మేరులో విగ్రహావిష్కర్త: **శ్రీ తుమ్మల నాగేశ్వరరావు** గారు
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు
తేది.30.08.2026 ఆదివారం ఉదయం గం.10.55 ని.లకు

కృష్ణబాబు గారి విగ్రహావిష్కరణకు విచ్చేయుచున్న గౌరవ అతిధులకు, నాయకులకు, కృష్ణబాబు గారి అభిమానులకు మా హృదయపూర్వక స్వాగతం..

జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి ద్విసభ్య కమిటీ సభ్యులు, కొవ్వూరు	**కంఠమని రామకృష్ణారావు** ద్విసభ్య కమిటీ సభ్యులు, కొవ్వూరు	**మద్దిపట్ల శివరామకృష్ణ** కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్	**నాదెళ్ళ శ్రీరామ్ చౌదరి** AMC ఛైర్మన్, చాగల్లు	**మద్దిపట్ల సురేష్** టిడిపి యువ నాయకులు, కొవ్వూరు
కాకర్ల సత్యేంద్ర టిడిపి నాయకులు, అన్నదేవరపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్	**బొడ్డు కేశవ కుమార్** టిడిపి నాయకులు, దారవరం	**సూరపనేని సూర్యభాస్కర రామమోహన్** మాజీ మున్సిపల్ ఛైర్మన్, కొవ్వూరు	**సూర్యదేవర రంజిత్** కొవ్వూరు	**జి వి ప్రసాద్** LSCS ఛైర్మన్, అన్నదేవరపేట
ఉండవల్లి రాజగోపాల్ టిడిపి యువ నాయకులు, పశివేదల	**ఈడ్పుగంటి సుబ్బారావు** నెలటూరు	**బేతిన నారాయణ** కొవ్వూరు మండల పార్టీ ప్రెసిడెంట్, పశివేదల	**కాకర్ల నారాయుడు** కొవ్వూరు ఎంపిపి, వాడపల్లి	**ఆళ్ళ హరిబాబు** మాజీ ఎంఎంసిఛైర్మన్, చాగల్లు
కూచిపూడి లక్ష్మణరావు టిడిపి యువ నాయకులు పైడిమెట్ట ఎత్తిపోతల పథకం మాజీ ఛైర్మన్	**కలగర సుబ్బారావు** వైస్ ప్రెసిడెంట్, దొమ్మేరు	**ఉప్పలూరి శేషగిరిరావు (గిరి)** నల్లజర్ల	**అడ్డాల వెంకట శ్రీనివాస్** మద్దూరు	**కూచిపూడి గణేష్** టిడిపి యువ నాయకులు తాళ్ళపూడి మండల క్లస్టర్-1
అర్జిలి రామకృష్ణ కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్	**పొట్రు శ్రీనివాస్** కొవ్వూరు	**ఉప్పలూరి రాజేష్** కొవ్వూరు	**అల్లూరి శివ** పశివేదల	**ముళ్ళపూడి శ్రీరామ చంద్రమూర్తి** టిడిపి నాయకులు పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ఛైర్మన్
కూచిపూడి నరేంద్ర టిడిపి యువ నాయకులు	**ముళ్ళపూడి నరసింహారావు** పురుషోత్తపల్లి	**మన్యం దానారావు** కొమ్మర	**కొఠారు కృష్ణ** పశివేదల	**గాజుల రంగారావు** నిడదవోలు
మద్దాల ప్రభు నిడదవోలు	**బొల్లం కృష్ణ** తణుకు	**తొండెపు రమేష్** టిడిపి యువ నాయకులు	**లకంసాని ఆదిత్య** టిడిపి యువ నాయకులు	**వేములపల్లి కొండయ్య** **ప్రత్తిపాటి రమేష్ (బాబి)** పశివేదల
కూచిపూడి సూర్యతేజ టిడిపి యువ నాయకులు (బబ్లు)	**తొండెపు వినోద్** టిడిపి యువ నాయకులు	**నాదెళ్ళ సురేంద్ర** నల్లజర్ల	**బొల్లా శ్రీనివాసు గౌడ్** నిడదవోలు	**ప్రత్తిపాటి శశాంక్** కలవలపల్లి
ఆలపాటి గాంధి చోడవరం	**కావేటి రవిశేఖర్** దొమ్మేరు	**కూచిపూడి హనుమంతరావు** టిడిపి సీనియర్ నాయకులు	**నిమ్మగడ్డ అశోక్**	**మురమళ్ళ సత్యనారాయణ** టిడిపి పార్టీ ప్రెసిడెంట్, దొమ్మేరు
బొల్లిన నాగేంద్ర ఊనగట్ల సొసైటీ ప్రెసిడెంట్	**మద్దిపాటి సత్యనారాయణ** తోగుమ్మి	**నాయుడు వీర్రాజు** మద్దూరు	**గారపాటి రామచంద్రరావు** సొసైటీ ప్రెసిడెంట్, పశివేదల	**మద్దుకూరి శ్రీనివాస్** మలకపల్లి (ఎర్రబ్బులు)
వట్టుకూటి వెంకటేశ్వరరావు కుమారదేవం	**దాయన రామకృష్ణ** కొవ్వూరు	**అక్కిన రాంబాబు** వేములూరు	**ఈడుపుగంటి మురళి** చాగల్లు	**చిటికిన పెంటారావు** చాగల్లు మండల టిడిపి ప్రెసిడెంట్
గెల్లా సురేష్ కొవ్వూరు	**దొంగ రామకృష్ణ** చాగల్లు	**కాకర్ల సత్యనారాయణ** కొవ్వూరు టౌన్ తెలుగు యువత అధ్యక్షులు	**నల్ల కిషోర్** **గూడపాటి సురేష్** పశివేదల	**కంఠమని చరణ్** **దొండమూడి సాయికృష్ణ** కొవ్వూరు

(c) eenadu

మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు విగ్రహాల ఆవిష్కరణ నేడు

కొవ్వూరు పట్టణం: నిస్వార్థ రాజకీయ నేతగా సుదీర్ఘ కాలం సేవలందించడంతో పాటు పారిశ్రామికవేత్తగా పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు) రాణించారని కొవ్వూరు నియోజకవర్గ కృష్ణబాబు అభిమాన సంఘ నాయకులు పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో కొవ్వూరులో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. నాలుగు లైన్ల వంతెన (గామన్) కూడలి వద్ద ఏర్పాటు చేసిన కృష్ణబాబు విగ్రహాన్ని శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవిష్కరిస్తారని అనంతరం సంస్మరణ సభ జరగనుందన్నారు. దొమ్మేరు బస్టాండు కూడలిలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, కృష్ణబాబు విగ్రహాలను దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆవిష్కరించనున్నారన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాలు ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానున్నాయన్నారు. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆంధ్రాషుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు), ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రముఖులు హాజరు కానున్నారన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, బేతిన నారాయణ, బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న నాయకులు, చిత్రంలో ఎమ్మెల్యే ముప్పిడి

జనసైనికుడికి ఆర్థికసాయం

దేవరపల్లి: ఆపదలో ఉన్న జనసైనికులను ఆదుకోవడానికి పార్టీ సిద్ధంగా ఉంటుందని దేవరపల్లి ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. బంధపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికుడు పాతగొలుసుల ధర్మరాజుకి పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా రూ.25 వేలు ఆర్థికసాయం శనివారం అందజేశారు. కాట్నం గణేష్, బాలం బాబీ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

యువ సంకల్పం.. సేవా పథం

ఆపన్నులకు అండగా నిలుస్తున్న చిరంజీవి సేవా సమితి

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఆపన్నులకు సాయం చేయాలనే ఆలోచన వారిని కలిపింది. తమకు ఉన్న దాంట్లోనే చేయూత అందించాలని కొంతమందితో మొదలైన చిరంజీవి సేవా సమితి నేడు రెండు వందలకు పైగా సభ్యులతో గ్రామంలో ఉన్నవారితో పాటు ఇతర ప్రాంతాల్లోని వారికి సేవలు అందిస్తోంది.

నినాదాన్ని అందిపుచ్చుకొని..

నల్లజర్ల మండలం తెలికిచెర్లలో 2002లో ప్రారంభమైన చిరంజీవి సేవా సమితి మానవ సేవే.. మాధవ సేవ అనే నినాదాన్ని అందిపుచ్చుకుని పేదలకు సేవలు అందిస్తోంది. విరాళాలు తీసుకోకుండా సభ్యులే తమకున్న దానిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైద్యానికి, అత్యవసర సేవలకు ఆర్థిక సాయం చేయడం, మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, గ్రామంలో అభివృద్ధి పనులు వంటివి ప్రధానంగా చేపడుతున్నారు. విద్యాభివృద్ధికీ కృషి చేస్తున్నారు. పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేస్తున్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న యువకులు

ఏమేమి చేశారంటే..

ప్రమాదాల్లో గాయపడిన వారికి, గర్భిణులకు, అత్యవసర సందర్భాల్లో ఇప్పటి వరకు నాలుగు వేలకు పైగా యూనిట్లు రక్త దానం చేశారు. దివ్యాంగుడైన ప్రసాద్‌కు రూ.50 వేలు విలువ చేసే బ్యాటరీ ట్రైసైకిల్ అందజేశారు. కరోనా సమయంలో వంద ఆక్సిజన్ సిలిండర్లను సమకూర్చారు. సుమారు రెండు వందల మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించడంతో పాటు అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. గ్రామంలోని కాలనీల్లో 20 సిమెంటు బల్లలను ఏర్పాటు చేశారు. కేవలం స్థానికంగానే కాకుండా చిరంజీవి సేవా సమితి తరపున హైదరాబాద్‌కు వెళ్లి రక్త దానం చేసేలా ఏర్పాట్లు చేశారు.

ఎంతో ఆత్మసంతృప్తి

ప్రజా సేవ, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడమంటే ఇష్టం. స్నేహితులందరం కలిసి సేవా కార్యక్రమాలు చేయడానికి నిర్ణయించుకున్నాం. ఈ సేవలతో ఎంతో ఆత్మసంతృప్తి కలుగుతుంది.
- రుద్రా శ్రీనివాస్.

మన బాధ్యత

కష్టంలో ఉన్న వారికి సేవ చేయడం మంచి అవకాశంగా భావిస్తున్నా. మనతో పాటు మన చుట్టూ ఉన్నవారికి సహకరించడం కనీస బాధ్యత. అందుకే సంస్థ తరపున సేవలు అందిస్తున్నారు.
-కాకిలేటి శివ



వీల్‌ఛైర్ అందచేత

నల్లజర్ల: కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కూచిపూడి ఉదయ్‌భాస్కర్ పేర్కొన్నారు. దూబచర్లకు చెందిన దివ్యాంగురాలు ఆదూరి రమ్యశ్రీకి వచ్చిన వీల్‌ఛైర్ అందజేశారు. తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు కాకర్ల రామకృష్ణ, జనసేన నాయకుడు పురేళ్ల సత్యనారాయణ, భవిత పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రరావు, రష్మిత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

పెరవలి, న్యూస్‌టుడే: ఖండవల్లి వద్ద జాతీయరహదారిపై వేగ నిరోధానికి పెట్టిన పీపాలను వ్యాను ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి పెదతాడేపల్లి సంతలో మేకలు విక్రయించి, మిగిలిన వాటితో వ్యాన్‌లో అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం వెళ్తుండగా, తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల ఖండవల్లి జాతీయరహదారి కూడలి వద్ద పీపాలను ఢీకొట్టింది. దీంతో మేకల కాపరి రొట్టా అజయ్ చెవికి గాయమయ్యింది. చికిత్స నిమిత్తం తణుకులోని ఆసుపత్రికి తరలించారు. మూడు మేకలు సైతం మృత్యువాత పడ్డాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. శ్రీరామాకాలనీకి చెందిన ముత్తా ముసలయ్య (50) ఈనెల 26న ఎం.బుల్లిరాజుకు చెందిన పొలంలో పనికి వెళ్లాడు. సాయంత్రం ద్విచక్ర వాహనంపై ఇంటి వద్ద దింపుతానని చెప్పడంతో ముసలయ్య వాహనం ఎక్కుతుండగా బుల్లిరాజు చూసుకోకుండా ముందుకు పోనిచ్చాడు. దీంతో వాహనానికి ఉన్న ఇనుప హుక్కు ముసలయ్యకు గుచ్చుకుంది. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, శనివారం ఉదయం మృతి చెందారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో ఎస్.ఐ బి.జయరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసు నమోదు

నల్లజర్ల: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడు కొక్కిరిపాటి కిరణ్‌పై శనివారం పోక్సో కేసు నమోదు చేసినట్టు నల్లజర్ల ఎస్సై శివ గణేష్ తెలిపారు.

తెలుగు వెలుగులు భావితరాలకు అందాలి

కొవ్వూరులో వ్యాసరచన పోటీల విజేతలతో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

మోర్తలో కవుల పేర్లు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

తెలుగుభాషా దినోత్సవాన్ని పలు విద్యాసంస్థల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. భావితరాలకు భాషను చేరువ చేయాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. అంతకుముందు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.
–న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, ఉండ్రాజవరం, నిడదవోలు, గోపాలపురం పెరవలి

దుద్దుకూరులో నివాళులర్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు వీర్రాజు

నిడదవోలు, ఎస్వీడీ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు

కనీస వేతనం రూ.18వేలు చెల్లించాల్సిందే

నిడదవోలు: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే శానిటేషన్ సిబ్బంది, రాత్రి కాపలాదారులకు నెలకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని సంఘ గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు కోరారు. శనివారం నిడదవోలులో పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే శానిటేషన్ సిబ్బంది, రాత్రి కాపలాదారుల సంక్షేమ సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాంబాబు మాట్లాడుతూ.. తల్లికి వందనం పథకం అందించే సందర్భంలో ప్రతి విద్యార్థి నుంచి రూ.2వేలు వీరి జీతాల నిమిత్తం మినహాయిస్తున్నారని అయినా పూర్తిగా జీతాలు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికే చాలా మందికి 7 నెలల వేతనం పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా డి.అంజమ్మ, ఉపాధ్యక్షురాలిగా జె.పార్వతి, ప్రధానకార్యదర్శిగా గండి రత్నకుమారి, సహాయ కార్యదర్శిగా గొంది వరలక్ష్మి, కోశాధికారిగా ఎ.దుర్గ, సభ్యులుగా ఎల్లమెల్లి యేసేబు, భోగిరాజు, కళ్లెం రాజ్యం, పి.అప్పారావు, పుష్ప, పద్మావతి, పి.కుమారి ఎన్నికయ్యారు.

సమావేశానికి హాజరైన సిబ్బంది

ప్రమాదాలు జరుగుతున్నా.. పట్టదా?

దేవరపల్లిలోని పోలీస్ స్టేషన్ దాటిన తరువాత పెట్రోల్ బంకుల వద్ద ప్రధాన రహదారి మధ్యలో రెండు అడుగుల లోతున గుంత ఏర్పడడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. 100 మీటర్ల వరకు రోడ్డు ఎత్తుపల్లాలుగా మారింది. వర్షం కురిస్తే గుంతలో నీరు నిలుస్తోంది. వాహనదారులు గమనించక ప్రమాదానికి గురవుతున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్ వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

యువత క్రీడలపై ఆసక్తి చూపాలి

నిడదవోలు, దేవరపల్లి, న్యూస్‌టుడే: క్రీడలపై యువత ఆసక్తి చూపాలని విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు డాక్టర్ సత్తి బాపిరెడ్డి అన్నారు. స్థానిక వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్రీడా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ పి.రాఘవకుమారి మాట్లాడారు. ★పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక డీఎస్‌వో పురపాలకోన్నత పాఠశాలలో పర్వతారోహకుడు కంచడపు లక్ష్మణ్‌ను సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు నేతల భీమారావు, సంఘ అధ్యక్షుడు జువ్వల రాంబాబు పాల్గొన్నారు. ★ దేవరపల్లిలోని అంబటి సత్యనారాయణరావు జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు గ్రామానికి చెందిన మాధవరపు వెంకటేశ్వరరావు రూ.30 వేలు విలువగల 20 జతల క్రీడా దుస్తులు, ఫుట్‌బాల్, సెపక్ తక్రా బూట్లు అందజేశారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు భీమారావు, రాంబాబు

క్రీడా దుస్తులు, బూట్లు అందుకున్న వారితో దాత, ఉపాధ్యాయులు

హోమ్ నుంచి విద్యార్థి అదృశ్యం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: కొవ్వూరు పట్టణంలోని మదర్‌థెరిసా హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న మైనర్ విద్యార్థి అదృశ్యమైనట్లు పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 16 ఏళ్ల దనని చరణ్ సిద్ధూ రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్లో ఒంటరిగా తిరుగుతుండగా బాలల సంరక్షణ కమిటీ ప్రతినిధులు పట్టుకుని ఈనెల 18న కొవ్వూరులో శాంతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మదర్‌థెరెసా హోమ్‌కు అప్పగించారు. 27న రాత్రి 11.30 గంటల సమయంలో కిటికీలోంచి దూకి పారిపోయాడు. ఎంత వెతికినా ఆచూకీ దొరక్కపోవడంతో హోమ్ మేనేజరు బి.విజయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ జయరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖాళీ స్థలం.. వ్యర్థాలకు నిలయం

కొవ్వూరు పట్టణం 3వ వార్డు సెయింట్ లూథరన్ చర్చిని ఆనుకుని ఉన్న మురుగు కాల్వ సమీపంలో ఖాళీ స్థలం పిచ్చిమొక్కలు, వ్యర్థాలతో అధ్వానంగా ఉంది. ప్రధాన డ్రెయిన్ కొద్ది భాగంగా నిర్మాణం నిలిచిపోవడంతో మురుగు కదలక దుర్వాసన వెదజల్లుతోంది. కాలువ పొడవునా ఉన్న స్థలం విష పురుగులు, దోమలకు నిలయంగా మారింది. సమస్యను పురపాలక కమిషనర్ జి.సందీప్ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. – న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో ఇబ్బందులు

నల్లజర్ల, న్యూస్‌టుడే: చౌకడిపో డీలర్లకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ పెనుభారంగా మారిందని సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దూదిపాల వెంకన్న పేర్కొన్నారు. శనివారం నల్లజర్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియచేసిన అనంతరం తహసీల్దార్ నాయుడుకు వినతిపత్రం అందజేశారు. డీలర్ల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేవని, స్కానింగ్ చేసే యాప్ పనిచేయడం లేదన్నారు. డీలర్ల సంఘం మండలఅధ్యక్షుడు నరసింహమూర్తి, లక్ష్మణరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న డీలర్లు

జాతీయ రహదారి భద్రత వాహనాన్ని ఢీకొట్టిన డీసీఎం

నల్లజర్ల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దూబచర్ల నుంచి అనంతపల్లి వైపు వెళ్తున్న జాతీయ రహదారి భద్రత వ్యాన్‌ను, విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వెళ్తున్న డీసీఎం వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో భద్రతా వ్యాన్‌లో ఉన్న ముగ్గురికి గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని హైవే అంబులెన్స్ ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నల్లజర్ల ఎస్సైలు ఆంజనేయబాబు, శివ గణేష్ పర్యవేక్షించారు.

IN THE HONOURABLE COURT OF IX ADDL. DISTRICT JUDGE AT KOVVURU
E.P.No.40/2024 in Dispute No.40/2022

Between :-
M/s. Margadarsi Chit Fund Pvt Ltd.,
Seethampet Branch, Visakhapatnam-16 ...Decree holder
And
D.L.Narasimha Rao & 6 others ...Judgement Debtors

PROCLAMATION OF SALE

Notice is hereby given that by an order of the court named above, the properties of the 1st & 2nd JDRS (i.e., JDR1 Daparthi Lakshmi Narasimha Rao, S/o. Atchuta Rao, a/a.50 Years, R/at. D.No.1-120, Near Saibaba Temple, Gowripatnam Village, Devarapalli Mandal, West Godavari Dist.-534313. & JDR2 Daparthi Anusha, W/o.Lakshmi Narasimha Rao, a/a.41 Years, R/at. D.No.1-120, Near Saibaba Temple, Gowripatnam Village, Devarapalli Mandal, West Godavari Dist.) mentioned in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above E.P. for such of Rs.95,25,190/- (excluding publication charges and battas) up to the date of sale in the aforesaid dispute against the judgement debtors mentioned above.

Public are here by informed that the sale will be by public auction and the same will be held between 10:30 A.M to 05:00 P.M on 15-09-2026 at public court i.e., IX Addl. District Judge Court, Kovvuru. At the sale the public are generally invited to bid, either personally or by duly authorised agent subject to terms and conditions to sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished hereunder.

SCHEDULE PROPERTY OF 1ST JDR

RCC slabbed building consits of ground floor, First and Second floor bearing D.No.1-120 situated at Gowripatnam village under Survery No.266/2 with an extent of 2/3rd of undivided and unspecified joint share of 1344 Sq.yards or 1123.758 Sq.Mts out of 2016 Sq. Yards within the limits of Gowripatnam village, Devarapalli Mandalam, SRO KOVVURU, West Godavari Dist and bounded by **East:** Zilla Parishad Road; **West:** Land of Executant; **North:** Land of Pasumarthy Brahmanandam **South:** Road

DHR Value: 50,00,000/- **FA's Value:** 50,00,000/-,
JDRs Value: Not known as JDR Did not furnish the same.

SCHEDULE PROPERTY OF 2ND JDR

Land with an extent of 3.12 acres situated at Kovvuru Village under Survery No.518 vide Doc.No.1125/2015, Dated: 11-03-2015 within the limits of Kovvuru Village & Mandalam, SRO Kovvuru, West Godavari Dist., and bounded by

East: Land of Maddipatla Satya Prasanna and Jetti Jai Srinivas.; **West:** Land of Nakka Saraswathi etc.,; **North:** R.S.No.517, 516/2A land; **South:** Land of Cherukuri Venkata Rao and Kanatamani Hanumantha Rao

DHR Value: 50,00,000/- **FA's value: 50,00,000/-**
JDRs value: not known as JDR did not furnish the same.

KARUTURI SANKAR RAJA, Advocate
Kovvuru, West Godavari
Kovvuru
Date: 29-08-2026 **Ph. No. 6281714175, 8008333553**

(c) eenadu